
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
పెద్దపల్లి
20
బుధవారం ▪ 9-8-2017



ఎత్తిపోతలతో ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

- రివర్స్ పంపింగ్ ద్వారా ఎగువకు 'కాళేశ్వరం' నీరు
- కీలకంగా మారనున్న వరదకాలువ
- రేపు పనులకు శంకుస్థాపన, పోచంపాడ్‌లో సభ

8

◆ ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్



సింగరేణిలో ఎన్నికల సైరన్

- తేదీ ప్రకటనకు 14న సమావేశం
- సెప్టెంబర్ మొదటి వారంలో ఎన్నికలు ఉండే అవకాశం

◆ గోదావరిఖని

9

పోలీస్ సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

- గోదావరిఖని వన్‌టౌన్‌ను మోడల్ పోలీస్‌స్టేషన్‌గా తీర్చిదిద్దుతాం
- మండల పోలీస్ స్టేషన్లకు వాహనాలు

3



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కోలేటి దామోదర్





రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని అమల్లోకి తీసుక రావాలని నిర్ణయించింది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో కంటే ఎక్కువ మొత్తంలో కార్డులు జారీ అయ్యాయి. బియ్యం అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతోంది. రేషన్ షాపుల్లో కిలో రూపాయికి కొనుగోలు చేసి అధిక ధరలకు దళారులకు విక్రయిస్తున్నారు. రేషన్ డీలర్లు మిగిలిన బియ్యాన్ని కీ రిజిష్టర్‌లో తీసుకున్నట్లు నమోదు చేసి బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఈ అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తీసుకవస్తున్నారు. జిల్లాలో వచ్చే నెల నుంచి ఈ విధానాన్ని అమలు చేయనున్నారు. అందుకుగాను నియోజకవర్గాల వారీగా డీలర్లకు శిక్షణ ఇవ్వనున్నారు.

రేషన్ అక్రమాలకు చెక్..

- వచ్చే నెల నుంచి ఈ-పాస్ విధానం
- రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ యంత్రాలు
- యంత్రాల వినియోగంపై డీలర్లకు శిక్షణ

◆ ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి

6

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్(ఆర్ఎఫ్‌సీఎల్) నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. ప్రాజెక్టులో ఫౌండేషన్ బెడ్ పనులు పూర్తి కావడంతో ఇంజనీరింగ్ పనులు ప్రారంభం కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం గతంలో మూతపడిన ఎరువుల కర్మాగారాలను పునరుద్ధరించాలనే పాలసీలో భాగంగా ఎఫ్‌సీఎల్‌ను పునరుద్ధరిస్తోంది. ఆర్ఎఫ్‌సీఎల్ ఆధ్వర్యంలో రూ.5,374కోట్ల పెట్టుబడితో పరిశ్రమను నెలకొల్పుతున్నారు. 2018 సెప్టెంబర్ 25వ తేదీన యూరియా ఉత్పత్తికి సంబంధించి జీరో డేట్‌గా నిర్ణయించారు. పీఎంఓలోని ఒక ఉన్నతస్థాయి అధికారి ఎప్పటికప్పుడు కేంద్ర ఎరువుల మంత్రిత్వశాఖతోపాటు ఆర్ఎఫ్‌సీఎల్ యాజమాన్యాన్ని పనుల పురోగతిపై నివేదిక కోరుతున్నట్టు తెలుస్తోంది.



వేగంగా కొనసాగుతున్న ఆర్ఎఫ్‌సీఎల్ నిర్మాణ పనులు

- ఫౌండేషన్ పనులు పూర్తి
- ఇంజనీరింగ్ పనులు ప్రారంభం...
- పనుల పురోగతిపై ఎప్పటికప్పుడు పీఎంఓ సమీక్ష
- రెండు నెలల్లో టెక్నాలజీ టెండర్ల ఖరారు
- ఆరు నెలల తరువాత ఉద్యోగ నియామకాల ప్రక్రియ

◆ కోల్‌సిటీ

మధ్య పేజీల్లో

పొన్నం అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో

- విద్యార్థుల తరగతుల బహిష్కరణ

6



కాంగ్రెస్ నేతల్ని అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

అంతర్జాతీయ స్థాయికి

సీఎస్‌కేఐ క్రీడాకారులు

● ఒలింపిక్స్ లక్ష్యంగా అకాడమీ ఏర్పాటు

● సీఎస్‌కేఐ ఇండియా చీఫ్ ఈ శ్రీనివాస్

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా (సీఎస్‌కెఐ) క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ అనేక పతకాలు సాధిస్తున్నారని సీఎస్‌కేఐ ఇండియా చీఫ్, అంతర్జాతీయ కరాటే కోచ్ ఈ శ్రీనివాస్ అన్నారు. ఒలంపిక్స్ లక్ష్యంగా జిల్లాకు సీఎస్‌కెఐ అకాడమిని తెచ్చామని ఈ అకాడమిలో 36 మంది క్రీడాకారులకు ప్రత్యేకంగా ఒలంపిక్స్ స్థాయి శిక్షణను ఇస్తున్నామని, మహిళల ఆత్మరక్షణ క్రీడగా కరాటే ప్రశంసలు అందుకుంటుందని ఆయన ఆంధ్రజ్యోతికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తెలిపారు.



ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: జిల్లా క్రీడాకారుల ప్రతిభ ఎలా ఉంది?

శ్రీనివాస్: జిల్లా క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పాల్గొంటూ మంచి ప్రతిభను చాటుతున్నారు. జిల్లాలో 45 సంవత్సరాలుగా అనేక మంది కరాటే మాస్టర్లు శిక్షణ అందిస్తున్నారు. జిల్లాకు చెందిన కాంటినెంటల్ షోటోకాన్ నేషనల్ అకాడమీ నుంచి ఈ అంజనా, కె రాజా, ఎస్ శృతి, జి శ్వేత, ఎండి ఉమర్, సిహెచ్ సతీష్ అంతర్జాతీయ స్థాయిల్లో పాల్గొంటూ అనేక పతకాలను సాధించారు.

ఆంధ్రజ్యోతి: కరాటే శిక్షణతో ఎలాంటి లాభాలు ఉన్నాయి?

శ్రీనివాస్: కరాటేను 5 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వయస్సు వరకు కూడా నేర్చుకోవచ్చు. కరాటే శిక్షణతో మానసికంగా, ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉండొచ్చు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి ఒత్తిడినైనా ఎదుర్కొనే ధైర్యం సాహసం ఈ కరాటేతో లభిస్తాయి. ప్రత్యేకంగా బాలికలు, మహిళలకు ఆకాతాయిల నుంచి తమను తాము రక్షించుకునే క్రీడగా కరాటే ఉపయోగపడుతుంది.

ఆంధ్రజ్యోతి:సీఎస్‌కేఐ జాతీయ అకాడమీ ఉద్దేశ్యం ఏమిటి?

శ్రీనివాస్: 2020, 2024 ఒలింపిక్స్‌ను దృష్టిలో పెట్టుకొని జిల్లాలోని క్రీడాకారులను ఒలంపిక్స్‌కు ఎంపిక చేసే ఉద్దేశ్యంతో సీఎస్‌కెఐ అకాడమీని జిల్లాకు తీసుకు వచ్చాము. సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా, అంతర్జాతీయ స్థాయి కోచ్‌గా ఎంపిక చేసిన 36 మంది క్రీడాకారులకు ప్రతి రోజు ఉదయం, సాయంత్రం శిక్షణ అందిస్తున్నాం. సీఎస్‌కేఐ అకాడమీ నుంచి క్రీడాకారులు 15 దేశాల్లో జరిగిన అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి: మీ క్రీడా నేపథ్యం ఏమిటి?

శ్రీనివాస్: నేను చిన్నతనం నుంచి కరాటే క్రీడాకారుడిగా ఎదిగాను. అనేక జాతీయ, అంతర్జాతీయ కరాటే పోటీల్లో పాల్గొన్నాను. కరాటేపై మక్కువతో కరాటే మాస్టర్‌గా కొనసాగుతున్నాను. 17 సంవత్సరాలుగా కాంటినెంటల్ బుడోకాన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, కాంటినెంటల్ షోటోకాన్ కరాటే డొ ఇండియా మార్షల్ ఆర్ట్స్ అకాడమిని స్థాపించి వందల మంది కరాటే క్రీడాకారులకు శిక్షణ అందిస్తున్నాను. ఇప్పటి వరకు 67 మంది క్రీడాకారులను జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాను. ప్రస్తుతం సీఎస్‌కేఐ ఇండియా చీఫ్‌గా కొనసాగుతున్నాను.

ఖేల్

అథ్లెటిక్స్‌కు... మహర్దశ



సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్

● అంబేద్కర్ స్టేడియంలో రూ. 7 కోట్లతో సింథటిక్ ట్రాక్

● ఖేలో ఇండియా పథకం కింద మంజూరు

● అంబేద్కర్ స్టేడియంలో ఏడాదిలోగా నిర్మాణం



కరీంనగర్ అంబేద్కర్ స్టేడియం వ్యూ

కరీంనగర్ స్పోర్ట్స్: జిల్లా అథ్లెటిక్స్‌కు మహర్దశ పట్టనుంది. జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై జిల్లా అథ్లెటిక్స్ క్రీడాకారులు తమ సత్తాను చాటునున్నారు. కరీంనగర్ ఎంపీ వినోద్‌కుమార్ కృషి ఫలితంగా జిల్లాకు సింథటిక్ ట్రాక్ మంజూరయ్యింది. ఏడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించే సింథటిక్ ట్రాక్‌ను కేంద్రప్రభుత్వం ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఖేలో ఇండియా స్కీం కింద కరీంనగర్‌కు మంజూరు చేసింది. ఇక జాతీయ, అంతర్జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు కూడా అంబేద్కర్ స్టేడియం వేదిక కానుంది. దీంతో జిల్లా క్రీడాధికారులు, క్రీడాకారులు తమ హార్షాన్ని ప్రకటిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ గచ్చిబౌళి తర్వాత కరీంనగర్ సింథటిక్ ట్రాక్ కలిగిన జిల్లా రెండో స్థానంలో నిలువనుంది.

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌స్టేడియంలో సింథటిక్ ట్రాక్ నిర్మించనుండడంతో జిల్లా క్రీడాకారులతో పాటు, ప్రాంతీయ క్రీడా పాఠశాల్లో శిక్షణ పొందుతున్న దాదాపు 250 మంది క్రీడాకారులు ఈ ట్రాక్‌తో ప్రయోజనం పొందనున్నారు. జిల్లాలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటుతో అనేక మంది క్రీడాకారులు ఇక నుంచి అంతర్జాతీయ స్థాయి శిక్షణను పొందే అవకాశం ఉంది. ఈ ట్రాక్‌పై శిక్షణ పొందే క్రీడాకారులకు కీళ్ల నొప్పులు, మడిమనొప్పులు, జాయింట్ నొప్పులు రావు. దీంతో క్రీడాకారులు అనేక నైపుణ్యాల్లో శిక్షణ పొందే అవకాశం ఉంది. జిల్లాలోని అనేక మంది క్రీడాధికారులు, క్రీడాకారులు సింథటిక్ ట్రాక్ నిర్మాణంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మరిన్ని నిధులు వెచ్చిస్తాం

● ఎంపీ బి వినోద్ కుమార్



జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో 7 కోట్ల రూపాయల వ్యయంతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ను నిర్మిస్తున్నాం. హైదరాబాద్ గచ్చిబౌలి తర్వాత కరీంనగర్‌లోనే ఈ సింథటిక్ ట్రాక్‌ను నిర్మించడం ఆనందంగా ఉంది. ఈ ట్రాక్‌తో జిల్లా క్రీడాకా రులు అథ్లెటిక్స్‌లో పోటీలకు ఎంపి కయ్యే అవకాశం ఉంది. జిల్లాలో క్రీడల అభివృద్ధి మరిన్ని నిధులను తెప్పిం చేందుకు కృషి చేస్తాం.

క్రీడాకారులకు గొప్ప అవకాశం

● నందెల్లి మహిపాల్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి



జిల్లాలో ఎంపీ వినోద్‌కుమార్ చొరవతో ఏడు కోట్ల రూపాయలతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్‌ని ర్మించడం హర్షించదగ్గ విషయం. ఈ ట్రాక్ నిర్మాణంతో జిల్లా క్రీడాకారులు ప్రతిభ చాటేందుకు అవకాశం వచ్చింది. గచ్చిబౌలి తర్వాత సింథటిక్ ట్రాక్‌ను జిల్లా కేంద్రానికి మంజూరు చేయించడం అభినందనీయం. ఇది క్రీడాకారులకు గొప్ప అవకాశం. కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్‌నే అనేక మంది క్రీడాకారుల కళ.

నూతన క్రీడాకారులకు సువర్ణావకాశం..

● సర్దార్ బిషన్‌సింగ్, జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారుడు



కరీంనగర్‌లో సింథటిక్ ట్రాక్ నిర్మాణం నూతన క్రీడాకారులకు సువర్ధ అవకాశం. ఈ ట్రాక్‌పై అత్యుత్తమ శిక్షణను పొంది జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగవచ్చు. మాకు సరైన ట్రాక్, శిక్షణ లేకపోవడంతో జాతీయ క్రీడాకారులు గానే మిగిలిపోయాం. ఈ సింథటిక్ ట్రాక్‌తో జిల్లా క్రీడారంగం పేరు జాతీయ స్థాయిలో నిలవనుంది.

జిల్లా క్రీడాకారులు ఒలింపిక్ స్థాయికెదగాలి...

●జి స్వర్ణ, ఎస్ఐ జాతీయ క్రీడాకారిణి



కరీంనగర్‌కు సింథటిక్ అథ్లెటిక్స్ ట్రాక్‌ను మంజూరు చేయించిన ఎంపీ వినోద్‌కుమార్‌కు కృతజ్ఞతలు. ఈ ట్రాక్‌పై జిల్లా క్రీడాకారులు సాధన చేసి ఒలింపిక్ స్థాయికి ఎదగాలి. జిల్లా క్రీడా పతకాన్ని అంతర్జాతీయ వేదికలపై ఎగుర వేయాలి. అథ్లెటిక్స్‌లో ఉత్తమ శిక్షణనందించేందుకు కోచ్‌లను నియమించాలి.

ఇల్లందకుంట ఆలయ సమాచారం

ఇల్లందకుంట: అపర భద్రాదిగా పేరుగాంచిన శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తులతో కిటకిటలాడుతుంది. భక్తుల సౌకర్యార్థం పాలకవర్గం వివిధ రకాలైన ఆర్జిత సేవలను అందుబాటులో ఉంచింది. వచ్చే శ్రావణ మాసాన్ని దృష్టిలో ఉంచుకొని భక్తులు పెద్దఎత్తున తరలి వస్తారని భావించిన పాలకవర్గం ఏర్పాట్లు చేస్తుంది.

ఉదయం 3:45 గంటలకు మంగళ వాయిద్యాలు

4:30 గంటలకు సుప్రభాతం

5 గంటలకు పూజ కార్యక్రమాలు

6 గంటల నుంచి 7గంటల వరకు ఆరాధన

7 గంటల నుంచి 11:50 గంటల వరకు స్వామివారి దర్శనం, తీర్థ ప్రసాద వితరణ, అర్చన, ఆర్జిత సేవలు జరుపబడును.

మధ్యాహ్నం 12 గంటలకు ద్వార బంధనం, రాజభోగం, ఆరగింపు

● 12గంటల నుంచి 6గంటల వరకు స్వామివారి సర్వదర్శనం

సాయంత్రం: 6 నుంచి 7:30 గంటల వరకు స్వామి వారి



లఘు దర్శనం

రాత్రి 10 గంటలకు ద్వార బంధనం

3 ఆర్స్‌కే కాదు...ఆటలకూ సమయమివ్వాలి

● ఎస్ రమేశ్, పీఈటీ జిల్లా పెటా సభ్యులు

కరీంనగర్ స్పోర్ట్స్: ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులను చదవడం, రాయడం, అవగాహన కల్పించడం అనే మూడు అంశాల్లో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దదం కోసం చివరి 3 పీరియడ్‌లను 3 ఆర్స్‌కు కేటాయించారు. మొత్తం 60 పని దినాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు టైంటేబుల్‌ను సిద్ధం చేశారు. దీంతో ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడలకు, క్రీడా శిక్షణకు దూరం అవుతున్నారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో ఎస్‌జీఎఫ్ క్రీడలను నిర్వహించనున్నారు. విద్యార్థులు ఈ 3 ఆర్స్‌తో ఈ సంవత్సరం ఇక ఆటలకు దూరం అయ్యే పరిస్థితి నెలకొంది. విద్యార్థులకు 3 ఆర్స్‌తోపాటు ఆటలూ ముఖ్యమే. అందుకు క్రీడలకు కూడా సమయాన్ని కేటాయించాలి. ఉన్నత పాఠశాల స్థాయిలో క్రీడ పరికరాలను కొనుగోలు చేసేందుకు అవసరమైన నిధులను నేరుగా పాఠశాలలకు పంపించాలి.జిల్లాలోని అనేకఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఆటలకు దూరం అవుతున్నారు. అన్ని ఉన్నత పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయ పోస్టులనుప్రత్యేక డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి. ఎస్‌జీఎఫ్ క్రీడలను మండల, జోన్, జిల్లా స్థాయిల్లో నిర్వహించాలి.ప్రతిభగల క్రీడాకారులకు ప్రోత్సాహకాలను అందించాలి.



ఉద్యోగి వాయిస్

పోలీస్ సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

●దేశంలోనే నంబర్ వన్ మోడల్ పోలీస్ స్టేషన్ గోదావరిఖని వన్ టౌన్ ●హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి



రామగుండం కమిషరేట్ నూతన భవన నమూనా విడుదల చేస్తున్న దామోదర్

గోదావరిఖని : పోలీస్ సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారని, దేశంలోనే నంబర్ వన్ పోలీసింగ్‌గా తెలంగాణ పోలీసులు ముద్ర వేసుకున్నారని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. మంగళవారం ఎన్‌టీపీసీ మిలీనియం హాల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను దేశంలోనే నంబర్ వన్‌గా తీర్చిదిద్దనున్నట్టు, దీని కోసం రూ.3కోట్లు విడుదలయ్యాయని, త్వరలో నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు. మండల పోలీస్ స్టేషన్లకు వాహనాల కొరత ఉందని, త్వరలోనే మండల పోలీస్‌స్టేషన్లకు వాహనాలు కొనుగోలు చేయనునన్నట్టు తెలిపారు. 13 జిల్లాల్లో ఎస్పీ కార్యాలయాలు, నిర్మల్, మెదక్, సూర్యపేట, సిరిసిల్లా, సిద్దిపేట, రామగుండం కమిషనరేట్ల కార్యాలయాల పనులు ప్రారంభించనున్నట్టు, సిద్దిపేట, రామగుండం కమిషనరేట్లకు రూ.30కోట్లు కేటాయించినట్టు తెలిపారు.

జిల్లాలోని అంతర్గాం, రామగిరి మండల పోలీస్ స్టేషన్లకు ఒక్కో స్టేషన్‌కు రూ.1.5కోట్లు కేటాయించినట్టు తెలిపారు. కరీంనగర్ కమిషనరేట్, పోలీస్ కమాండెంట్ భవనానికి రూ.100కోట్లు, పెద్దపల్లి ఎస్ఐ, క్వార్టర్ భవనానికి రూ.35లక్షలు కేటాయించామన్నారు. గతంలో ఆర్థికశాఖ నుంచి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు నిధులు వచ్చేవని, కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్‌కు ప్రత్యేకంగా నిధులు కేటాయించడం వల్ల పనులు త్వరగా పూర్తవుతున్నాయన్నారు. ఎస్ఐ స్థాయి నుంచి డీజీపీ స్థాయి వరకు సమావేశం నిర్వహించి వారి సమస్యలను తెలుసుకున్న వ్యక్తి కేసీఆర్ అని, పోలీస్ సిబ్బంది సంక్షేమం కోసం ఎనలేని కృషి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థ పటిష్టంగా పనిచేస్తుందని, నిరంతరం శాంతిభద్రతలను కాపాడుతూ పోలీస్ వ్యవస్థ ముందుకు వెళుతుందన్నారు. రామగుండం సీపీ విక్రమ్‌జీత్ దుగ్గల్ మాట్లాడుతూ కమిషనరేట్ పరిధిలో 44 పోలీస్ స్టేషన్లు ఉన్నాయన్నారు. ఇందులో 8 నుంచి 10 పోలీస్ స్టేషను గోదావరిఖని వన్‌టౌన్, టుటౌన్, మంథని, పెద్దపల్లి, మంచిర్యాల టౌన్, చెన్నూరు, బెల్లంపల్లి టౌన్‌లకు పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. వీటిని మోడల్ పోలీస్ స్టేషన్లుగా తీర్చిదిద్దుతామన్నారు. హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగంలో అమలవుతున్న డ్యూటీ చార్జ్‌ను ఇక్కడ అమలు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

పంజాగుట్ట పోలీస్ స్టేషన్ మాదిరిగి ఇక్కడి పోలీస్‌స్టేషన్లలో యోగా, చిన్న జిమ్, మెస్‌ను ఏర్పాటు చేయనన్నట్టు తెలిపారు. సిబ్బంది ఎవరైనా బదిలీ అయినా అక్కడ గతంలో పని చేసిన విధానాన్ని కొత్తగా వచ్చిన సిబ్బంది అలవాటు చేసుకోవాలన్నారు. దీని కోసం హైదరాబాద్‌లో మూడు రోజుల పాటు అవగాహన సదస్సు కూడా ఇప్పించనున్నట్టు తెలిపారు. దశల వారీగా సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నట్టు, రెండో దశలో మరిన్ని పోలీస్‌స్టేషన్‌లలో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్టు చెప్పారు. రామగుండం కమిషరేట్ నూతన భవన నమూనాను విడుదల చేశారు. సమావేశంలో రామగుండం పెద్దపల్లి డీసీపీ కర్ర విజేందర్‌రెడ్డి, గోదావరిఖని ఏసీపీ అపూర్వరావు, హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ శ్రీనివాస్, అర్కిటెకర్ విజయ్ పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో
మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న విజయరమణారావు, టీడీపీ నాయకులు

కలెక్టరేట్ : జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలని టీడీపీ జిల్లా అధ్యక్షుడు చింతకుంట విజయరమణారావు మంగళవారం ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గల ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మారుస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. 2016 హరితహారం కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లికి వచ్చిన సమయంలోనూ సీఎం మరోసారి హామీ ఇచ్చారని, ఆ హామీ ఇంకా నెరవేరక పోవడం శోచనీయమన్నారు అడగకముందే పెద్దపల్లిని జిల్లాగా ప్రకటించిన ముఖ్యమంత్రి అవసరం ఉన్న మెడికల్ కళాశాలను కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లాలో కనీస వైద్య సదుపాయలు లేకపోవడంతో మెరుగైన చికిత్స కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు పేద ప్రజలు వెళ్లాల్సి వస్తుందన్నారు. కరీంనగర్ ఉమ్మడి జిల్లాగా ఉన్నప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపల్లి లేదా రామగుండం ప్రాంతంలోగాని మెడికల్ కళాశాల ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలందరికి అందుబాటులో ఉండే విధంగా మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. టీడీపీ నాయకులు ఉప్పు రాజు, సునీల్ రావు, కాల ప్రశాంత్, కోనేరు వినాయకరావు, నూగిళ్ల మల్లయ్య, జగదీష్, బుడ్డపల్లి శ్రీనివాస్, భూతగడ్డ సంపత్, వొడ్నాల రమేష్, రేకుంట సమ్మయ్య, మక్సూద్, బొడ్డుపల్లి జగదీష్, అవినాష్, దేవనంది సూరజ్, సంతోష్, అశోక్, రమేష్, వెంకట్రాజం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల జోలికి రావొద్దు



సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

కళ్యాణ్‌నగర్ : కమ్యూనిస్టుల జోలికి రావద్దని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. యాకయ్య అన్నారు. సీఎం వాఖ్యలను నిరసిస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గోదావరిఖని చౌరస్తాలో సీఎం దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొర అహంకారాన్ని, నిజాంను తలపిస్తూ పాలన కొనసాగిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కమ్యూనిస్టుల, మావోయిస్టుల ఏజెండానే అంటూ ఇసుక మాఫియా, భూకబ్జాలకు పాల్పడుతూ కోట్లాది రూపాయాలు సంపాదిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కుటుంబ పాలన కొనసాగిస్తున్నారని, కమీషన్ల కోసం కోట్లాది రూపాయాలు అప్పులు తీసుకువస్తూ ప్రజలపై భారం మోపుతున్నారన్నారు. కమ్యూనిస్టులు అభివృద్ధి నిరోధకులు, ప్రజా ద్రోహులని విమర్శించడం సరైంది కాదన్నారు. నిజాం నవాబ్‌ను తరిమికొట్టింది కమ్యూనిస్టులన్న విషయం ముఖ్యమంత్రి గుర్తుంచుకోవాలన్నారు. పశ్చిమబెంగాల్, త్రిపుర రాష్ట్రాల్లో అభివృద్ధిని చూసి నేరుచ్కోవాలన్నారు. కలిసి ఉద్యమించినప్పుడు కమ్యూనిస్టులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. నిరసనలో అనుమాల మహేశ్వరి, రవీందర్, మొగిలి, మెండ శ్రీనివాస్, రాము, పారిజాత, పైముదా, లావణ్య, సునిత, నాగమని, జగదేవి, శ్యామ్, గోపాల్ పాల్గొన్నారు.

వ్యవసాయ భూముల పరిశీలన

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని పెద్దరాత్‌పల్లి గ్రామంలోని వ్యవసాయ భూములను మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మొగులయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దరాత్‌పల్లికి చెందిన రైతులు తమ భూములు అమ్ముతామని ముందుకు రావడంతో, వాటిని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రస్తుతం సాగులో ఉన్న భూములను పరిశీలించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకపోనున్నట్లు తెలిపారు. ఈ భూములను రైతులు విక్రయిస్తే దళితులకు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు.

'ఖని'లో రేపు ఉచిత వైద్యశిబిరం

కళ్యాణ్‌నగర్: సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్(హెచ్‌ఎంఎస్) ఆధ్వర్యంలో గురువారం తిలక్‌నగర్‌లోని జాడిదుర్గయ్య కంప్యూటర్ ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్, ఎడ్యుకేషన్ డైరెక్టర్ మీర్జా ఆజాంబేగ్ తెలిపారు. కరీంనగర్ వైద్య బృందం వైద్య పరీక్షలు నిర్వహిస్తారని, ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని గోదావరిఖని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సీఎం కేసీఆర్ లక్ష్యాన్ని నెరవేర్చాలి..

- హరితహారంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి
- మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ

కోల్‌సిటీ: హరితహారంలో ప్రతి ఒకరూ మొక్కలు నాటి సీఎం కేసీఆర్ లక్ష్యంను నెరవేర్చాలని మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ అన్నారు.

రామగుండం కార్పొరేషన్ 36వ డివిజన్‌లో మంగళవారం సీనియర్ సిటీజన్‌హాల్ దగ్గర కార్పొరేటర్ పాముకుంట్ల లలితభాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా


మొక్కలు నాటుతున్న మేయర్ లక్ష్మీనారాయణ

హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే మన చుటుపక్కల మొక్కలు నాటి పచ్చదనం ఉండేలా చూసుకోవాలని పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ ఇంట్లో మొక్కలను పెంచాలని, మొక్కలతో కాలుష్యం తగ్గి వర్షాలు కురుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, జెడ్‌పీటీసీ కందుల సంధ్యారాణి, ఎంపీటీసీ గంట వెంకటరమణారెడ్డి, టీఆర్ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు, కార్పొరేటర్లు నారాయణదాసు మారుతి, అభిషేక్‌రావు, బొబ్బిలి సతీష్, నస్రీమ్‌బేగం, దాసరి ఉమ, చెరుకు బుచ్చిరెడ్డి, సర్పంచ్ పల్లె శ్రీనివాస్, పెద్దంపేట శంకర్, ఉల్లంగుల రమేష్, పర్లపల్లి రవి, కారం వినయ్, దాసరి సాంబమూర్తి, మేకల సమ్మయ్య పాల్గొన్నారు.

పోచంపాడు బహిరంగ సభకు తరలిరావాలి

- మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ

కోల్‌సిటీ: పోచంపాడులో ఈ నెల 10న కేసీఆర్ పాల్గొనే బహిరంగ సభకు రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి పెద్ద ఎత్తున తరలివెళ్లాలని రామగుండం కార్పొరేషన్ మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం మేయర్ నివాసంలో కార్పొరేషన్ అధ్యక్షుడు దీటి బాలరాజు ఆధ్వర్యంలో బహిరంగ సభ విజయవంతానికి ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశానికి మేయర్ కొంకటి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.


సమావేశంలో మాట్లాడుతున్న మేయర్ లక్ష్మీనారాయణ

రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎనలేని కృషి చేస్తున్నారని, వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నారని, కల్తీ విత్తనాలు, ఎరువులను అరికట్టారని, రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు ఎకరానికి రూ.4వేల చొప్పున రైతులకు అందించిన ఘనత కేసీఆ ర్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ బహిరంగ సభకు జిల్లా మంత్రి, ఎంపీ ఆధ్వర్యంలో రామగుండం కార్పొరేషన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సాగంటి శంకర్, కార్పొరేటర్లు మారుతి, బొబ్బిలి సతీష్, నడిపెల్లి అభిషేక్‌రావు, కొండ్ర స్టాలిన్‌గౌడ్, దాసరి ఉమాదేవి, నస్రీమ్‌బేగం, చెరుకు బుచ్చిరెడ్డి, పల్లె శ్రీనివాస్, ఉల్లంగుల రమేష్, దాసరి సాంబమూర్తి, మేకల సమ్మయ్య, బద్రి రాజు, కాంపెల్లి రవి, మహ్మద్, నాయిని శంకర్, పర్లపల్లి రవి, డాక్టర్ యుగేందర్, మోహిద్ సన్ని, వంశీ, అన్వేష్, ఈదునూరి శంకర్, అభినయ్, కారం వినయ్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం : జడ్పీటీసీ

పాలకుర్తి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని, విద్యార్థి దశ నుంచే విద్యార్థులకు క్రీడల్లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలని జడ్పీటీసీ కందుల సంధ్యారాణి సూచించారు. పాలకుర్తి మండలం బసంత్‌నగర్ వర్కర్స్ క్లబ్‌లో మూడు రోజుల పాటు జరిగే మండలస్థాయి క్రీడలను మంగళవారం సంధ్యారాణి ప్రారంభించారు.

ఈ సందర్భం గా జడ్పీటీసీ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులు క్రీడల్లో పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తున్నదని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మూడు రోజుల పాటు జరిగే మండల స్థాయి క్రీడా పోటీల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జింక మల్లేశం, ఎంపీపీ ఆడెపు రాజేశం, కేశోరాం సిమెంట్ కంపెనీ జీఎం(హెచ్ఆర్) కేఎన్ రావు, సర్పంచ్ పర్శవేని శ్రీనివాస్, ఎంపీటీసీ దేవానందుల రాజమొగిలి పాల్గొన్నారు.


జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడలను ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

ఈపీ ఆపరేటర్లకు ప్రమోషన్లు కల్పించాలి

గోదావరిఖని: రామగుండం రీజియన్‌లోని నాలుగు ఓపెన్‌కాస్టులలో పని చేస్తున్న డీ గ్రేడ్ ఆపరేటర్లకు వెంటనే సీ గ్రేడ్ ప్రమోషన్లు కల్పించాలని ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు వేల్పుల నారాయణ, మేరుగు రాజయ్య, బ్రాంచ్ కార్యదర్శులు మడ్డి ఎల్లయ్య, అన్నారావు, వైవీరావు డిమాండ్ చేశారు. రామగుండం రీజియన్‌లోని 70మంది ఆపరేటర్లు డీ గ్రేడ్ కిందనే పని చేస్తున్నారని, క్యాడర్ స్కీమ్ ప్రకారం రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసినా ఇంత వరకు ప్రమోషన్లు ఇవ్వకపోవడంతో వారికి భవిష్యత్‌లోప్రమోషన్లురాకుండా ఆర్థికంగా నష్టపోతారని, కొత్తగూడెంలో పని చేసే ఆపరేటర్లకు ప్రమోషన్లు కల్పించారని, రామగుండం రీజియన్‌లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, వెంటనే ఆపరేటర్లకుప్రమోషన్లు కల్పించాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

రేపు కార్పొరేషన్ ముట్టడి..సీపీఐ

కళ్యాణ్‌నగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై గురువారం రామగుండం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు సీపీఐ నగర కార్యదర్శి గోషిక మోహన్ తెలిపారు. 50డివిజన్‌లలో ప్రజా సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉన్నాయని, మూడేళ్లలో కార్పొరేషన్‌లో ఏ ఒక్క అభివృద్ధి జరుగలేదన్నారు. ఈ ముట్టడి కార్యక్రమానికి సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక


విద్యార్థినులకు చెక్కులను అందజేస్తున్న జీఎం

యైటింక్లయిన్‌కాలనీ: సెక్టార్-3 సింగరేణి పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థులు క్యాడెట్ సంక్షేమ సంఘం ఉపకార వేతనాలకు ఎంపికయ్యారు. చదువు, ఎన్‌సీసీల్లో ప్రతిభ కనబర్చిన వారికి రూ. 6వేల చొప్పున ఉపకారవేతనాలను సీడబ్ల్యుఎస్ అందజేయనున్నది. మంగళవారం జీఎం కార్యాలయంలో ఉపకార వేతనాలకు ఎంపికైన అంజలి, సౌమ్య, అలేఖ్య, సాయికీర్తనలకు జీఎం విజయబాబు చెక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలో డీజీఎం వెంకటేశ్వరరావు, హెచ్‌ఎం డీ వెంకటేశ్వరరావు, ఎన్‌సీసీ అధికారి కమల్‌మనోహర్‌లు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఏర్పాటు చేయండి

కళ్యాణ్‌నగర్: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మెడికల్ కళాశాల ఏర్పాటుతో ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని, గతంలో సీఎం కేసీఆర్ రామగుండంలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తానని హామీ కూడా ఇచ్చినట్టు పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడు ఆడెపు శంకర్, ప్రధాన కార్యదర్శి బద్దపురి కేశయ్య పేర్కొన్నారు. మూడు సంవత్సరాల క్రితం ముఖ్యమంత్రి కేసీఆర్ కరీంనగర్‌కు వచ్చినప్పుడు సింగరేణి, ఎన్‌టీపీసీలతో సమీక్షా సమావేశం నిర్వహించారని, కళాశాల నిర్మాణ బాధ్యత నిమ్స్‌కు ఇచ్చినప్పటికీ మళ్లీ దాని విషయంలో ముందుకు రావడం లేదని, రామగుండంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అంతా కలిసి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.

నియామకం..

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి భూనిర్వాసిత, ప్రభావిత గ్రామాల సంక్షేమ సంఘం ఆర్జీ-2 డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులను నియమిస్తున్నట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జే శంకర్ ఒక ప్రటకనలో పేర్కొన్నారు. ఆర్జీ-2 అధ్యక్షుడిగా వెంకట్రావ్‌పల్లెకు చెందిన శీలారపు లక్ష్మణ్‌ను, ప్రధాన కార్యదర్శిగా న్యూమారేడుపాకకు చెందిన కొమ్ము గట్టయ్యను నియమిస్తున్నట్టు తెలిపారు. నిర్వాసిత ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడానికి పాటుపడాలని వారికి శంకర్ సూచించారు.

అక్రమ బదిలీలను నిలిపివేయాలి

యైటింక్లయిన్‌కాలనీ: ఆర్జీ-1,2 ఏరియాలకు చెందిన హెచ్‌ఎంఎస్ నాయకులు దశరథం, వీరస్వామి, యాదగిరి సత్తయ్యల అక్రమ బదిలీలను యాజమాన్యం నిలిపివేయాలని హెచ్‌ఎంఎస్ కేంద్రనాయకుడు దేవవెంకటేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కార్మికుల తరఫున మాట్లాడే వారిపై ఉక్కుపాదం మోపేలా వ్యవహరించడం సరికాదన్నారు. యూనియన్ ప్రొటెక్ట్ మెంబర్లు ఉన్న నాయకులను బదిలీ చేయకూడదనే నిబంధనను తుంగలో తొక్కి యాజమాన్యం అక్రమంగా బదిలీలు చేసినట్టు దేవవెంకటేశం పేర్కొన్నారు.

సబ్‌జైలు ఏర్పాటు చేయండి

- కోలేటి దామోదర్‌కు చైతన్య మానవ వేదిక వినతి


వినతి పత్రం అందజేస్తున్న సభ్యులు

కళ్యాణ్‌నగర్: రామగుండం కమిషనరేట్ పరిధి గోదావరిఖనిలో సబ్‌జైలు ఏర్పాటు చేయాలని మంగళవారం చైతన్య మానవ వేదిక ఆధ్వర్యంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్‌కు వినతిపత్రం అందజేశారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో పదికిపైగా కోర్టులు ఉన్నాయని, 30 పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, కేవలం లక్షెట్‌పేట్‌లో మాత్రమే సబ్ జైలు ఉందని, మంథని, ముత్తారం, కాటారం, గోదావరిఖని, రామగుండంలోని కక్షిదారులు, నేరారోపణలు ఎదుర్కొంటున్న వారు సాయంత్రం వేళల్లో బెయిల్ దొరకక ఇబ్బందులు పడుతున్నారని, ఇక్కడ సబ్ జైలు ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందన్నారు. కరీంనగర్‌లో జైలు ఉండడం వల్ల సాయంత్రం వేళ బెయిల్ వస్తే అక్కడికి వెళ్లాలంటే ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని, దీనిని దృష్టిలో ఉంచుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. చైర్మన్‌ను కలిసిన వారిలో వేదిక అధ్యక్షుడు కొప్పుల శంకర్, నూతి సురేష్‌కుమార్, కొప్పుల నరేష్, మాదాసు శ్రీనివాస్, సురేందర్, ప్రదీప్, రవి, రాజేష్, సురేందర్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
4★
మంథని
బుధవారం 9 ఆగస్టు 2017
మంథని । ముత్తారం । కమాన్‌పూర్ । రామగిరి

ఎస్సీ కార్పొరేషన్ రుణాలకు దరఖాస్తుల ఆహ్వానం

కమాన్‌పూర్ : ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం ఈనెల 15వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రాజు ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జతచేయాలని, లక్ష రూపాయల లోపు ఆదాయం ఉన్న వారికి సబ్సిడీ 80శాతం, రెండు లక్షల లోపు ఉన్నవారికి 70శాతం, ఐదు నుంచి పది లక్షల లోపు ఆదాయం ఉన్నవారికి 60శాతం సబ్సిడీ వర్తిస్తుం దని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులను 31వ తేదీలోపు గ్రా మసభలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

ఎస్‌జీఎఫ్ జోన్ కార్యదర్శిగా రాజమల్లయ్య



మంథని: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) మంథని జోన్ కార్యదర్శిగా జెడ్పీహెచ్‌ఎస్ బాలికల పాఠశాలలో పీడీగా పని చేస్తున్న బూట్ల రాజమల్లయ్యను నియమిస్తూ డీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. ఎస్‌జీఎఫ్ మండల చైర్మన్‌గా ఎంఈవో వ్యవహరిస్తారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ కమిటీ రెండు సంవత్సరాలపాటు కొనసాగుతుందని తెలిపారు. వీరి ఆధ్వర్యంలో అండర్ 14, 17 బాలబాలికల కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, అథ్లెంటిక్స్ క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. మంథని మండల కార్యదర్శిగా డాక్టర్ దొమ్మటి రవి, రామగిరి మండల కార్యదర్శిగా సీహెచ్. శైలజ, ముత్తారం మండల కార్యదర్శిగా సునీత, కమాన్‌పూర్ మండల కార్యదర్శిగా కేఎస్‌ఎన్ రెడ్డిలు వ్యవహరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్‌జీఎస్ జోన్ కార్యదర్శి రాజమల్లయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో ఎస్‌జీఎఫ్ క్రీడోత్సవాలను విజయవంతం చేస్తామన్నారు.

60 సబ్సిడీ యూనిట్లు మంజూరు

మంథని: ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మండలానికి 60 సబ్సిడీ యూనిట్లు మంజూరైనట్లు ఎంపీడీవో జయరావు మంగళవారం తెలిపారు. వ్యక్తిగతంగా మంజూరు చేసే ఈ యూనిట్ల కోసం ఆసక్తి కల్గిన అభ్యర్థులు ఈనెల 15వ తేదీలోగా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మంథనిలోని ఆంధ్రాబ్యాంక్-16, హెచ్‌డీఎఫ్‌సీ-3, కేడీసీసీబీ-4, ఎబీహెచ్ ఏడీబీ-27, గుంజపడుగు ఎస్‌బీహెచ్-10 యూనిట్లు మంజూరైనట్లు తెలిపారు. 21 నుంచి 50 సంవత్సరాల వయస్సు కల్గి వార్షిక ఆదాయం 1.50 లక్షలు ఉన్న వారు మీసేవా కేంద్రం ద్వారా కులం, ఆదాయం, నివాస ధ్రువీకరణ పత్రాలతో కుటుంబంలో ఒక్కరు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మంజూరైన యూనిట్లలో 33.5 శాతం మహిళలకు రిజర్వేషన్ ఉంటుందన్నారు.

కేసీఆర్ పర్యటనను విజయవంతం చేయండి

మంథని/ముత్తారం: శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవనంలో భాగంగా పోచంపాడులో శుక్రవారం జరిగే సీఎం కేసీఆర్ పర్యటనకు అధిక సంఖ్యలో తరలివెళ్ళాలని ముత్తారం ఎంపీపీ అత్తె చంద్రమౌళి, మంథని మండల పార్టీ అధ్యక్షుడు కొండ శంకర్ కోరారు. మంగళవారం వేర్వేరుగా వారు విలేకరులతో మాట్లాడారు. ఎమ్మెల్యే పుట్ట మధు ఆధ్వర్యంలో కాళేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం నుంచి జలాలను తీసుకెళ్ళి సీఎం చేతుల మీదుగా శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో కలుపుతారని తెలిపారు. సీఎం పర్యటనకు వెళ్ళటానికి ఎమ్మెల్యే పుట్ట మధు గ్రామాల వారీగా వాహనాలను ఏర్పాటు చేశారని తెలిపారు. విలేకరుల సమావేశంలో జెడ్పీటీసీ మూల సరోజనపురుషోత్తంరెడ్డి నాయకులు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, సంజీవరెడ్డి, దాసరి చంద్రమౌళి, ఆకుల కిరణ్, వేల్పుల గట్టయ్య, మారుతి, ఆరెల్లి సంతోష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ మైనార్టీ కమిటీ ఏర్పాటు

మంథనిరూరల్: మండలంలోని లక్కెపూర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కమిటీని టీపీసీసీ ఉపాధ్యక్షుడు దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు ఏర్పాట చేసినట్లు మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు అబ్దుల్ ఆలీం మంగళవారం తెలిపారు. అధ్యక్షుడిగా ఆజీం, ఉపాధ్యక్షులుగా రఫీక్, చాంద్, ప్రధాన కార్యదర్శులుగా సల్మాన్, బాబామీయాలను ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

ఎంపీడీవోపై కలెక్టర్‌కు ఫిర్యాదు

మంథనిరూరల్: మంథని ఎంపీడీవో దురుసు ప్రవర్తనపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఎంపీటీసీలు మేదరలక్ష్మిపర్వాతాలు, బండారి సమ్మయ్య, ఆకుల ఉషారాణి, జిమిడ రాజేశ్వరి, పోలు రజితశివ, లోడారి రాములు, కొమ్మిడి స్వర్ణలతలు మంగళవారం తెలిపారు. ప్రజా సమస్యలపై ఎంపీడీవో వద్దకు వెళ్ళగా సరైన సమాధానం చెప్పకుండా దురుసుగా ప్రవర్తిస్తూ అవమాన పరుస్తున్నారన్నారు. కల్యాణలక్ష్మి పథకానికి సంబంధించిన పత్రాలపై గెజిటెడ్ సంతకం కోసం వెళ్ళిన ఎస్సీ, ఎస్టీలను అవమాన పరుస్తున్నాడన్నారు. హరితహారం కార్యక్రమంపై ప్రతి రోజు కారులో తిరిగినట్లు రికార్డు చేసి కారు బిల్లు అక్రమంగా తీసుకుంటున్నాడని, వీటిపై విచారణ జరిపి ఎంపీడీవో పై చర్య తీసుకోవాలని వారు కోరారు.

అంగడిబజార్‌లో కనీస వసతులు కరువు

- పారిశుద్ధ్యం పై పట్టింపు లేని పాలకులు
- చోద్యం చూస్తున్న సింగరేణి

మంథని(రామగిరి): రామగిరి మండలంలోని సెంటినరీకాలనీలోని అంగడిబజార్‌లో కనీస వసతులు కరువయ్యాయి. రెండు దశాబ్దలుగా కొనసాగుతున్నా పాలకవర్గం పట్టించుకోవడం లేదు. సెంటినరీ కాలనీలో ఏర్పాటు చేసిన మార్కెట్‌లో పారిశుధ్యం పనులు చేపట్టడంలో పాలకులు విస్మరిస్తుండడంతో వినియోగదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. అంగడిలో కేవలం తైబజార్ వసూళ్లకే పాలకులు పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నా యి. సంతలో పడేసిన కొబ్బరి బొండాలు, కూరగాయాలు, చెత్తాచెదారంతో నిండుకుంటున్నాయి. దుర్వాసనతో వెదజల్లుతోందని ప్రజలు వాపోతున్నా రు. అంగడి బజార్‌కు వెళ్ళే పరిస్థితి లేదని పూర్తి చెత్తా చెదారంతో పాటు బురుద మయంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. అంగడి బజార్‌కు సమీపంలోనే పాఠశాల ఉండడంతో దుర్వాసన, దోమలతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రెండు వేలకు పైగా కార్మికులు ఉండే ఈ ప్రాంతం లోని అంగడి బజార్‌లో నెలకొన్న అసౌకర్యలను సింగరేణి యాజమాన్యం పట్టించుకోవాలని పలువురు కోరుతున్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి

కండె రాజన్న(కార్మికుడు)



అంగడిబజార్‌లో నెలకొన్న పారిశుధ్యంపై పాలకులు దృష్టి సారించాలి. కేవలం గ్రామపంచాయతీ ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకొని పనిచేయకుండా కార్మికుల అవస్థలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. చెత్తను తొలగించాల్సిన భాధ్యత గ్రామపంచాయతీపై ఉంది. పందుల స్వైర విహారం, దోమల వ్యాప్తితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం, సింగరేణి యాజమాన్యం దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

దుర్గంధం భరించలేకపోతున్నాం



ఆసం తిరుపతి

ప్రతి వారం జరిగే సంతతో అంగడి బజార్ ప్రాంతం చెత్తమయంగా మారుతోంది. పడేసిన కూరగాయలు, కొబ్బరి బొండాలు, వ్యర్థాలతో దుర్వాసన వెదజల్లుతోంది. స్థానికంగా ఉండే వారి నివాసాల్లో రాత్రి వెళల్లో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. వీటికి తోడు పందులు స్వైర విహారం చేస్తున్నాయి, ప్రతివారం అంగడి ముగిసిన వెంటనే పరిశుభ్రం చేయించాలి. దీనిపై పాలక మండలి స్పందించాల్సిన అవసరం ఉంది.



అంగడి బజార్‌లో పడేసిన కొబ్బరి బొండాలు



బురదమయంగా అంగడి బజార్ ప్రధాన రహదారి→

ఎంపీటీసీలకు విధులు, నిధులు కేటాయించాలి

కమాన్‌పూర్ : ఎంపీటీసీలకు విధులు, నిధులు కేటాయించకపోవడంతో ప్రభుత్వంపై విశ్వాసాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడతుందని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముల్మూరి శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం. విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎంపీటీసీలు ఉత్సవ విగ్రహంలాగా మారుతున్నారని అన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలల్లో ప్రోటోకాల్ పాటించకపోవడంతో ప్రాధాన్యం కోల్పోతున్నారని, అధికారులు ఎంపీటీసీలను ఆహ్వానించకుండా అవమాన పరుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎంపీటీసీల సమస్యలను ఎమ్మెల్యే, మంత్రుల ద్వారా సీఎం దృష్టికి తీసుకువెలుతామని తెలిపారు. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం ఎంపీటీసీలకు విధులు, నిధులు కేటాయిస్తుందనే విశ్వాసం ఉందన్నారు. సమావేశంలో ఎంపీటీసీలు గంట వెంకట రమణారెడ్డి, తాల్ల శంకర్, నాయకులు దేవి లక్ష్మినర్సయ్య లు ఉన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీలు

ఫొటోగ్రఫి దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

కమాన్‌పూర్ : ఫొటోగ్రఫి దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మంగళవారం ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ నాయకులు తహసీల్దార్ రాజమనికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 19న ఫోటోగ్రాఫర్ దినోత్సవం జరగనుంది. కార్యక్రమంలో బత్తులరాజు, వడ్లకొండ తిరుపతి, ఉప్పు శ్రీనివాస్, సందవేణ నాగరాజు, దబ్బెట సంతోష్, బాలు, సతీష్ ఉన్నారు.

ఖమ్మంపల్లిలో తల్లిపాల వారోత్సవాలు

ముత్తారం: మండలంలోని ఖమ్మంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముర్రుపాల ఆవశ్యకత గూర్చి అవగహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీర్థల లక్ష్మయ్య, ఎంపీటీసీ బండారి సుధాకర్, ఎఎన్‌ఎం సరళ, అంగన్‌వాడి కార్యకర్తలు రమాదేవి, తిరుమల, తిరుపతమ్మ, సుజాతలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కార్యకర్తలు

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

ముత్తారం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూడో విడుత హరిత హారం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఏపీడి క్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మండల స్థాయి అధి కారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిత హారంలో మొక్కలను నాటే బాధ్యత ప్రతి అధికారికి ఉందన్నారు. అలాగే గ్రామాల్లో వంద శాతం మరుగుదొడ్లు నిర్మించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎం పీపీ అత్తె చంద్రమౌళి, ఎంపీడీవో విజయ్ కుమార్, వ్యవసాయ అధికారి చిందం శ్రీకాం త్, అంగన్‌వాడి సూపర్‌వైజర్ రమాదేవి, ఐకేపి ఎపీఎం పద్మ, పంచాయతీరాజ్ ఎఈ రాజు కుమార్, ఎపీవో దయామని, ఎంపీవో అక్కపాక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

వేరుకుళ్ళు తెగులుపై జాగ్రత్త వహించాలి

ముత్తారం: మండలంలోని పత్తి చేనుల్లో ప్రస్తుతం ఎక్కువగా వేరుకుళ్ళు తెగుళ్ళు సోకుతుందని మండల వ్యవసాయ అధికారి చింది శ్రీకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని వేరుకుళ్ళు సోకిన పత్తి చేనును మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వేరుకుళ్ళు లక్షణాలు పత్తి మొక్కలు ఒక వరుసలో గాని, గుంపులుగా గాని ఆకులు ఎండిపోయి చనిపోతాయని, తెగులు సోకిన మొక్క వేరు చూస్తే బ్రౌన్ కలర్‌లో ఉంటుందని ఆయన తెలిపారు. వీటి నివారణ కోసం కాపర్, ఆక్సీక్లోరైన్, రెడోమిల్, కొసైడ్, 19-19-19 వంటి రసాయనాలను మిశ్రమాలలో కలుపుకొని పిచికారి చేయడం వల్ల ఫలితం ఉంటుందని ఆయన సూచించారు.

విద్యార్థి మహాసభ కరపత్రం విడుదల

మంథని(రామగిరి): ఈ నెల 18న హైదరాబాద్ రవీంద్రభారతిలో జరగనున్న బీసీ విద్యార్థి మహాసభను విజయవంతం చేయాలని బీసీఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డేగ కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం రామగిరి మండలంలోని లద్నాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కరపత్రాన్ని విడుదల చేశారు. సమావేశంలో బీసీఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడు కొలంపల్లి నరేష్, కార్యకర్తలు తౌట శ్రీను, తొట్ల తిరుపతి, గాజు రఘుపతి, బర్ల కుమార్, వంశీ, వెంకటేష్, పులిసాయి, డేగ రవీ, కుమార్, రొడ్డ నరేష్ పాల్గొన్నారు.

విలేకరుల ఫోన్ నంబర్లు

గోదావరిఖని	99854 11290	కళ్యాణ్‌నగర్	9985466605
కోల్‌సిటీ	97046 78933	జ్యోతినగర్	98662 89001
కోల్‌సిటీటౌన్	98495 33246	అంతర్గాం	94902 96195
లక్ష్మీనగర్	93466 08052	పాలకుర్తి	90003 43990
		యైటింక్లయిన్‌కాలనీ	88011 36441

అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలి

- కార్మిక ద్రోహి టీబీజీకేఎస్
- జాతీయ సంఘాలు

గోదావరిఖని: కార్మికుల హక్కులను ప్రశ్నిస్తే కార్మిక సంఘాల నాయకుల గొంతును యాజమాన్యం నొక్కుతుందని, అక్రమ బదిలీలను వెంటనే నిలిపివేయాలని జాతీయ కార్మిక సంఘాలు ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, హెచ్‌ఎంఎస్, సీఐటీయూ, బీఎంఎస్ నాయకులు నరహరి, దార సదాశివుడు, బోడకుంట కనకయ్య, లింగునాయక్, యాదగిరి సత్తయ్య యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌జీ-1 పరిధిలోని జీడీకే ఫైవింక్లయిన్ గనిపై జరిగిన గేట్ మీటింగ్‌లో వారు మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం పోరాటం చేసిన హెచ్‌ఎంఎస్ నాయకులను అక్ర మంగా బదిలీ చేశారని, ఈ బదిలీలను



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న జాతీయ కార్మిక సంఘాల నాయకులు

వెంటనే నిలిపివేయాలని, బదిలీల వెనుక టీబీజీకేఎస్ హస్తం ఉందన్నారు. కార్మికుల ద్రోహిగా టీబీజీకేఎస్ నాయకులు నిలిచిపోతారన్నారు. ప్రాతినిధ్య సంఘాల నాయకులకు ప్రొటెస్టడ్ వర్క్‌మెన్‌గా ఉన్న వారిని బదిలీ చేయడం అప్రజాస్వామికమని, నియంత్రణ పోకడలు మార్చుకోవాలని, టీబీజీకేఎస్‌కు కార్మికులే బుద్ధి చెబుతారన్నారు. యాజమాన్య చర్యలను నిరసిస్తూ కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ గేట్ మీటింగ్‌లో నాయకులు ఒడ్డేపల్లి శంకర్, మైసయ్య, మదుకర్, శ్రీనివాస్, శంకర్, రాయమల్లు, రాజయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

నేడు తహసీల్దార్ కార్యాలయం ముట్టడి

కళ్యాణ్‌నగర్: ఉపాధ్యాయులకు సీపీఎస్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ రద్దు చేయాలంటూ బుధవారం రామగుండం తహసీల్దార్ కార్యాలయాన్ని ముట్టడించనున్నట్టు డీటీఎఫ్ రామగుండం మండలశాఖ అధ్యక్షుడు రామస్వామి, ప్రధాన కార్యదర్శి రమేష్, యూటీఎఫ్ అధ్యక్షుడు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నిరసనలో మండలంలోని సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గుట్కాల పట్టివేత

పాలకుర్తి: పాలకుర్తి మండలం కుక్కలగూడూరు గ్రామంలో మంగళవారం బసంత్‌నగర్ పోలీసులు నిషేధిత గుట్కాలను పట్టుకున్నారు. గ్రామానికి చెందిన చంద్రమౌళి గుట్కాలు అమ్ముతుండగా పట్టుకుని అతని వద్ద నుంచి రూ.15వేల విలువైన గుట్కాలను స్వాధీనం చేసుకుని, కేసు నమోదుచేసి అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు.

పోలీసు అధికారుల ఫోన్ నెంబర్లు

గోదావరిఖని ఏసీపీ	- 9440795133
గోదావరిఖని వన్‌టౌన్ సీఐ	-9440795110
గోదావరిఖని టుటౌన్ సీఐ	- 9440795120
గోదావరిఖని ట్రాఫిక్ సీఐ	-9440795140

బస్ డిపో అధికారులు

గోదావరిఖని డిపో మేనేజర్	- 959225922
గోదావరిఖని బస్టాండ్	- 08728 -24589

రామగుండం కార్పొరేషన్ అధికారులు

కమిషనర్ జాన్ శామ్‌సన్	9849905878
ఎస్ఈ మల్లికార్జునుడు	8333024762

సినిమాగ్రేడ్

రాజేష్	:	దర్శకుడు
ఊర్వశి	:	గౌతమ్‌నంద
శ్రీనివాస	:	నక్షత్రం
న్యూఅశోక	:	ఫిదా

ఎస్సీ, ఎస్టీ, చిరు వ్యాపారులకు చేయూత

- రాష్ట్ర స్థాయి డిక్కి సమావేశంలో ఎన్‌టీపీసీ ఈడీ డీకే దూబే


మాట్లాడుతున్న ఎన్‌టీపీసీ ఈడీ డీకే దూబే

జ్యోతినగర్: ఎస్సీ, ఎస్టీ చిరు వ్యాపారులకు ఎన్‌టీపీసీ యాజమాన్యం చేయూతనందిస్తుందని రామగుండం ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీకే దూబే తెలిపారు. మంగళవారం ఎన్‌టీపీసీ ఈడీసీ మిలీనియం హాల్‌లో దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్(డిక్కి), ఎంఎస్‌ఎంఈ ఫోరం, ఎన్‌టీపీసీ సంయుక్తంగా నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

ఎన్‌టీపీసీకి సంబంధించి జరిగే కాం ట్రాక్టర్లు, ఇతర వ్యాపారాలకు సంబంధించి దళిత వ్యాపారులు, ప్రోత్సాహకాలు ఇస్తున్నామని, చాలా మంది ఎస్సీ, ఎస్టీ ఎన్‌టీపీసీ వ్యాపారంలో భాగస్వాములు అవుతున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ వెండర్లు తమ వ్యాపారాల్లో రాణించాలంటే అందివస్తున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంచుకోవడంతో పాటు వ్యాపార మెళకువలు అలవర్చుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో డిక్కి రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్, ఎన్ టీపీసీ అధికారులు ఎస్‌సీ, ఎస్‌టీ వెండర్లు, ఎంఎస్‌ఎంఈ డెవలప్‌మెంట్ ఫోరం సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

ఈపీ ఆపరేటర్లకు వెబ్ కౌన్సెలింగ్

గోదావరిఖని: సింగరేణి ఆర్‌జీ-1, 2, 3, భూపాపల్లి ఏరియాల ఈపీ ఆపరేటర్లకు మంగవారం స్థానిక ఆర్‌జీ-1 టెక్నికల్ ట్రైనింగ్ సెంటర్‌లో వెబ్ కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్‌జీ-1 ఎస్‌ఓటూ జీఎం త్యాగరాజు ముఖ్య అతిథిగా హాజరై కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈపీ ఆపరేటర్స్ సీనియర్స్ 'బీ' గ్రేడ్ వరకు, ఈపీ ఆపరేటర్ల శిక్షణ కోసం సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల్లో ఉన్న ఖాళఖీలు భర్తీ చేయడానికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో 45మంది దరఖాస్తు చేసుకోగా 37మందికి వారు కోరుకున్న చోట పోస్టింగ్ ఇచ్చారు.

అలాగే టీటీసీలో శిక్షణ పూర్తయిన 76మంది ఈపీ ఆపరేటర్స్ బెల్లంపల్లి, కొత్తగూడెం, మణుగూరు ఏరియాలను ఎంచుకున్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి సీనియార్టీ ప్రకారం, పారదర్శకంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పర్సనల్) హనుమంతరావు, ఇంజనీ ర్ రాజన్న, టీటీసీ మేనేజర్ ఏ రాంమోహన్‌రావు పాల్గొన్నారు.


వెబ్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

బాక్సింగ్ శిక్షకుడు రామారావుకు సన్మానం

కళ్యాణ్‌నగర్: బాక్సింగ్ క్రీడలో అంతర్జాతీయ టైటిల్ సాధించిన హర్యానకు చెందిన విజేందర్‌సింగ్‌కు శిక్షకుడిగా వ్యవహరిస్తున్న గోదావరిఖనికి చెందిన మంద రామా రావును స్వచ్ఛందసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని లో ఘనంగా సన్మానించారు. విజేందర్‌సింగ్‌కు మంద రామారావు శిక్షకుడిగా వ్యవహరించడం గర్వకారణమని, అంతర్జాతీయ టైటిల్ కోసం కృషి చేసిన రామారావును పలు వురు అభినందించారు. స్వచ్ఛంద సంఘాల సల హాదారుడు దయానంద్‌గాంధీ, లెక్చరర్ రాయ సుధాకర్‌రాజు, వెంకటేష్, సదానందం, రఫిక్ పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దినేష్



కళ్యాణ్‌నగర్: అఖిల భారత యువజన సమాఖ్య పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన మద్దెల దినేష్ ఎన్నికయ్యారు. 1999 నుంచి విద్యార్థి, యువజన రంగాల్లో తనదైన శైలిలో కార్యక్రమాలను నిర్వహిస్తూ యువతరం పాలిట మహమ్మారిగా మారిన అశ్లీల సాహిత్యం, పాన్ మసాలా, గుట్కాలను నిషేధించాలని డిమాండ్ చేస్తూ అనేక ఉద్యమాలకు దినేష్ కీలక పాత్ర పోషించారు. దినేష్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కావడంపై పలు సంఘాల నాయకులు గోషిక మోహన్, మల్లయ్య, మార్కపురి సూర్య, విజయ్, సుధీర్, ప్రమీలాదేవి, ఓదెమ్మ, జాకబ్, కన్నం లక్ష్మీనారాయణ, స్వామి, లెనిన్, రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ యవత ఎదుర్కొంటున్న సమస్యలపై మిలిటెంట్ పోరాటాలు చేస్తానని తెలిపారు.

యువతకు ఉచిత శిక్షణ

లక్ష్మీనగర్: నవంబర్‌లో కరీంనగర్‌లో జరిగే ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే యువకులకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్టు ఆర్‌జీ-1 అధికార ప్రతినిధి బీ హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్‌జీ-1 సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, పరిసర ప్రభావిత గ్రామాల ప్రజల పిల్లలకు, నిరుద్యోగులైన యువకులకు గోదావరిఖని సింగరేణి స్టేడియంలో శారీరక దారుడ్యంలో శిక్షణ, బోధన తరగతులు కూడా నిర్వహించనున్నట్టు తెలిపారు. ఆసక్తిగల వారు సెప్టెంబర్ 2 నుంచి అక్టోబర్ 16వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

మరుగుదొడ్ల నిర్మాణంపై సమీక్ష

అంతర్గాం: ముర్మూర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో మంగళవారం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ సమీక్ష సమావేశాన్ని ఎంపీడీఓ సంజీరావు నిర్వహించారు.

వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం నిర్ణయించిన సమయానికి పూర్తి చేయించే బాధ్యత గ్రామ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో వ్యవహరించి పూర్తి చేయించాలని తీర్మాణించారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు కొదురుపాక పవన్, పంచాయతీ కార్యదర్శి కమల, కారోబార్ విద్యాకర్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణపై సమీక్ష

యైటింక్లయిన్‌కాలనీ: 15న జరుపనున్న 71వ స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణపై ఆర్జీ-2 జీఎం విజయబాబు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని వివిధ విభాగాల అధికారులకు సూచించారు. సీఈఆర్ క్లబ్‌లో జరిగే కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబర్చిన కార్మికులను సన్మానించనున్న ట్టు తెలిపారు. కార్మిక కుటుంబాలు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు జీఎం సూచించారు. డీజీఎంలు వెంకటేశ్వరరావు, రామకృష్ణ, చిరంజీవులు, ఎర్రన్న, ఎస్‌ఎస్ ఓ జానకిరామారావులు పాల్గొన్నారు.

కేసు నమోదు..

కోల్‌సిటీ: గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన మారుపాక వసంతను భర్త, మామలు రూ.5లక్షల అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా వేధించిన వారిపై వరకట్నం కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు. గాంధీనగర్‌కు చెందిన మారుపాక వసంతను 5సంవత్సరాల క్రితం కాల్వ శ్రీరాంపూర్ మండలం అంకంపల్లి గ్రామానికి చెందిన తిరుపతితో వివాహం చేశారు.

వివాహ సమయంలో కట్నం, ఇతర లాంఛనాలతో ఘనంగా వివాహం జరిపించగా మళ్లీ అదనంగా రూ.5లక్షలు తేవాలంటూ భర్త తిరుపతి, మామా గట్టయ్యలు వేధించడంతో వసంత వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు తిరుపతి, గట్టయ్యలపై కేసు నమోదు చేసినట్టు వన్‌టౌన్ పోలీసులు తెలిపారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

ఓదెల :మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ కళాశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేస్తామని విద్యాశాఖ మంత్రి ఇచ్చిన హామీ అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో విద్యార్థులకు సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. కుటుంబ పాలనలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్క సతీష్, మేకల మహేందర్, వికాస్, అనిల్, చరణ్, రాజు పాల్గొన్నారు.

హుస్సేన్‌మియా వాగులోకి నీరు విడుదల చేయాలి

● బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సంజీవరెడ్డి

ఓదెల : ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి చెరువులు, కుంటలు నింపేందుకు డీ-86 కాల్వ ద్వారా నీటిని సరఫరా చేయాలని, హుస్సేన్‌మియా వాగులోకి నీరు విడుదల చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె సంజీవరెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని పొత్కపల్లిలో మంగళవారం నిర్వహిమచిన బీజేపీ బూత్ కమిటీల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. క్షేత్ర స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బూత్ కమిటీలు ఏర్పాటయ్యాయని, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో పెద్దపల్లి స్థానం బీజేపీకి దక్కుతుందన్నారు. నిరుద్యోగులు, వివిధ కులాలకు ఎన్నో భ్రమలు కల్పించిన సీఎం కేసీఆర్ ఏమి చేయలేక పోయారన్నారు. నేరెళ్లతోపాటు వివిధ జిల్లాల్లో ఇసుక మాఫియాతో చంపిస్తూ తప్పుడు కేసులు నమోదు చేయిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గ కన్వీనర్ పిన్నింటి రాజు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సెప్టెంబర్ 17న అమిత్‌షాతో భారీ సభ నిర్వహిస్తామన్నారు. అందుకు ఇప్పటి నుంచే ప్రతి కార్యకర్త సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. అధికార ప్రతినిధి ఆది కేశవరావు మాట్లాడుతూ విస్తార్ యోజనతో బూత్‌ల స్థాయి నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తుందని పేర్కొన్నారు. బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సునీల్‌రావు, మండల అధ్యక్షుడు శనిగరపు రమేష్, ఆవుల ముత్తయ్య, తాళ్లపల్లి వెంకటేశం, పూల్ల సదయ్యగౌడ్, ఆది సతీష్, తూడి రాజేందర్, పుల్లూరి పృథ్వి, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఇన్‌చార్జి కలెక్టర్



వివరాలు తెలుసుకుంటున్న ఇన్‌చార్జి కలెక్టర్

ధర్మారం: మండలంలోని బంజేరుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల పెర్కపల్లి, మల్లాపూర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలను మంగళవారం మధ్యాహ్నం ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. పెర్కపల్లి పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారని ఉపాధ్యాయులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయలు హాజరు శాతం గురించి కూడా వివరాలు సేకరించారు. అదేవిధంగా మల్లాపూర్ పాఠశాలలో కూడా పిల్లల హాజరు, ఉపాధ్యాయుల వివరాలను తెలుసుకున్నానేజ ఆయన వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు

ఎలిగేడు : మండలంలోని ధూళికట్ట గ్రామంలో మంగళవారం గౌడ కులస్తులు వాని ఆరాధ్య దైవమైన ఎల్లమ్మ తల్లి బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు నూతన వస్త్రాలు ధరించి బోనాలతో నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడాల తార పర్శరాములుగౌడ్, సర్పంచ్ పర్శరాములు గౌడ్, గౌడ కులస్తులు, మహిళలు పాల్గొన్నారు.

సీఎం సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

ఎలిగేడు : ఈ నెల 10న పోచంపాడ్ వద్ద నిర్వహించే సీఎం బహిరంగ సభకు మండలంలోని రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తానిపర్తి మోహన్‌రావు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారన్నారు. ఈ రాష్ట్రంలో రైతే రాజుగా వెలుగొందే రోజులు దగ్గరలోనే ఉన్నాయని పేర్కొన్నారు. సమావేశంలో నాయకులు కవ్వంపల్లి దుర్గయ్య, పడాల పర్శరాములు గౌడ్, బింగి రాజు, గుడుగుల మహేందర్, శరత్‌రెడ్డి, రాచర్ల కొండయ్య, సాయిలు, సర్పంచ్ మండిగ రాజనర్సు, శ్రీనివాసరెడ్డి, కప్పల సాయిలు, సరపంచ్ మండిగ రాజనర్సు పాల్గొన్నారు.

ఎంపీపై విమర్శలు విడ్డూరం

ఓదెల : ఎంపీ బాల్క సుమన్‌పై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని టీఆర్ఎస్ నాయకులు మ్యాడగోని శ్రీకాంత్, నూనె కుమార్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో శ్రీకాంత్ మాట్లాడుతూ ఎంపీ చేస్తున్న అభివృద్ధి, ప్రజా సేవా పట్ల అవగాహన లేకుండా విమర్శలు తగవని కాంగ్రెస్ నాయకుల ఆరోపణలను ఖండించారు. బాల్క సుమన్ విద్యార్థి సంఘం నేతగా ఓయూలో తెలంగాణ ఉద్యమాన్ని విస్తృతం చేసి, రాష్ట్ర ఏర్పాటులో ప్రధాన భూమిక వహించారని పేర్కొన్నారు.

సినిమా గైడ్
సంగీత -ఫిదా
శ్రీనివాస- గౌతమ్‌నంద

ఇంటింటా మొక్కలు నాటాలి



మహిళలకు మొక్కలు పంపిణీ చేస్తున్న ఎస్సై

సుల్తానాబాద్ : ఇంటింటా మొక్కలు నాటాలని మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పడాల అజయ్, ఎస్సై రాజు అన్నారు. మండలంలోని గర్రెపల్లిలో మంగళవారం పోలీసుల ఆధ్వర్యంలో హరితహారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎస్సై రాజు, రవీందర్‌రెడ్డి, వీరస్వామి, మేకల అశోక్ తదితర పోలీసు సిబ్బంది గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామస్థులనుద్దేశించి ఎస్సై రాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్‌లో కాలుష్యం సమస్యలుండవన్నారు. పర్యావరణానికి ముప్పు ఉండదని, గ్రామం పచ్చగా ఉండటం వలన ప్రజలు స్వచ్ఛమైన గాలిపీల్చి ఆరోగ్యంగా ఉంటారన్నారు. సర్పంచ్ పడాల అజయ్ మాట్లాడుతూ గ్రామంలో రెండు విడుతలగా హరితహారంలో భాగంగా మొక్కలు నాటామని, మంచి ఫలితాలు సాధించామన్నారు. ఎనిమిది ఎకరాల్లో మామిడి తోట పెంచుతున్నామన్నారు. జడ్పీ హైస్కూల్‌లో నాటిన మొక్కలు ఎదిగాయన్నారు. మూడో విడత కూడా పెద్దఎత్తున మొక్కలు నాటుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తిరుపతి, వార్డు సభ్యులు కనుకయ్య, మల్లికార్జున్, కుమార్, హరీశ్, అంగన్‌వాడీలు మాధవి, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఫొటోగ్రాఫర్లు

సుల్తానాబాద్ : ఈ నెల 19న నిర్వహించే ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని ప్రొఫెషనల్ ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం తహసీల్దార్ రజితకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని ప్రభుత్వమే నిర్వహిస్తూ గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు వర్క్‌షాప్‌లు, ఎగ్జిబిషన్లు నిర్వహించాలన్నారు. అలాగే ఫొటోగ్రాఫర్ల కోసం ఫొటో భవన్‌ను నిర్మించుకునేందుకు అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు నారాయణ, మహేశ్, సతీష్, రాజు, అంజి, సూరజ్, రంజిత్, పులి రాజు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేడు బీజేపీ సమావేశం

ఎలిగేడు :మండల కేంద్రంలో బుధవారం బీజేపీ మండల స్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి అడ్డగుంట తిరుపతిగౌడ్, బీసీ జిల్లా మోర్చా అధ్యక్షుడు చలందుల చంద్రశేఖర్ యాదవ్ తెలిపారు. మంగళవారం వారు ఎలిగేడులో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీని నియోజకవర్గ స్థాయిలో పటిష్టపరిచి రాబోయే ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగురవేయడానికి తగు ప్రణాళికలు సిద్ధం చేయడానికి ఈ సమావేశం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మండల, జిల్లా పదాధికారులు, బీజేపీ శ్రేణులు, అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పాఠశాలల్లో బ్యాగులు పంపిణీ

ఎలిగేడు : మండలంలోని ధూళికట్ట ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులకు ప్లేట్లు, బ్యాగులు పంపిణీ చేశారు. మంచిర్యాలలోని యూత్ ఫర్ సేవా సంస్థ బ్యాగులు, ప్లేట్లు పంపిణీ చేయగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ పడాల తార పర్శరాములుగౌడ్, సర్పంచ్, ఉపసర్పంచ్ బాలసాని పర్శరాములుగౌడ్, ఆవుల చంద్రయ్య, ఎంపీటీసీ మారం కొమురయ్య, ఇన్‌చార్జి ఎంఈఓ కవిత, దాతలు బుద్దినేని వెంకటేశ్వర్‌రావు, సత్యనారాయణ, జాతీయ అవార్డు గ్రహీత కొండ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రుణాల కోసం దరఖాస్తుల ఆహ్వానం

సుల్తానాబాద్ : జిల్లా షెడ్యూల్డ్ క్యాస్ట్ సర్వీస్ కోఆపరేటివ్ సొసైటీ ద్వారా వివిధ బ్యాంకుల నుంచి ఆర్థిక తోడ్పాటును అందించేందుకు అర్హులైన ఎస్సీల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ఎంపీడీఓ వినోద్ ఒక ప్రకటనలో తెలిపారు. సుల్తానాబాద్ ఆంధ్రబ్యాంకు ద్వారా 4 యూనిట్లు, తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా 4 యూనిట్లు, హెచ్‌డీఎఫ్‌సీ ద్వారా 3, కేడీసీసీ ద్వారా 4, బస్టాండ్ ఎదురుగా గల ఎస్‌బీహెచ్‌ద్వారా 5, ఎస్‌బీఐ ద్వారా 3, అలాగే గర్రెపల్లిలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా 5, కొలనూర్ బ్యాంకులో 3, కనుకుల ఎస్‌బీహెచ్‌ద్వారా 3్ల, ఎస్‌బీహెచ్ పూసాల ద్వారా 3 యూనిట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. ఒక్కొక్కరికి 80 శాతం సబ్సిడీపై రుణాలను అందించనున్నామన్నారు.

మండలంలోని 37 యూనిట్లు మంజూరయ్యాయని, 21 నుంచి 50 ఏళ్ల లోపు వారు అర్హులన్నారు. గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15లోగా పేర్లు నమోదు చేసుకోవాలని, సెలక్షన్ కమిటీ 31న లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేసి ఆయా జాబితాలను సెప్టెంబర్ 15లోగా బ్యాంకులకు పంపించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 30 లోగా బ్యాంకు మేనేజర్లు రుణాలు ఇవ్వడానికి ఆమోదం తెలుపుతూ అక్టోబర్ 10న ప్రొసీడింగ్‌లను జిల్లా సొసైటీల ద్వారా జారీ చేయడం జరుగుతుందన్నారు. మొత్తం మీద ఈ పథకానికి సంబంధించిన లబ్ధిదారుల గ్రౌండింగ్‌ను జనవరి 31, 2018న పూర్తవుతుందని పేర్కొన్నారు.

విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన

కాల్వశ్రీరాంపూర్ : మండలంలోని కూనారం గ్రామంలోని రైతులకు వరి విత్తనోత్పత్తిపై మంగళవారం వ్యవసాయ అధికారి కమలాకర్ అవగాహన కల్పించారు. నాణ్యమైన విత్తనాలు వాడాలని, విత్తనంపై అవగాహన కలిగి ఉండాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్త శ్రీధర్, సర్పంచ్ బొటుకు రాజమల్లమ్మ, ఎంపీటీసీ సాధనవేన రాజేశ్వరీ, సింగిల్‌విండో చైర్మన్ కొట్టె సమ్మయ్య, ఏఈఓ రాజు, శ్రీనివాస్ రెడ్డి, పూర్ణచందర్, రైతులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో అన్నచెల్లెకు తీవ్ర గాయాలు

సుల్తానాబాద్ : సుగ్లాంపల్లి సబ్‌స్టేషన్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అన్నచెల్లెండ్లకు తీవ్ర గాయాలయ్యాయి. సుల్తానాబాద్‌కు చెందిన గోపు లక్ష్మి రాఖీ పండుగ సందర్భంగా తన సోదరునికి రాఖీ కట్టేందుకు కందునూరి పల్లెకు వెళ్లింది. ఆ రోజు సోదరుని ఇంట్లోనే ఉంది. మంగళవారం చెల్లెలు లక్ష్మిని సుల్తానాబాద్‌లో దిగబెట్టేందుకు సోదరుడు నెల్లి కనుకయ్య తన ద్విచక్రవాహనంపై సుల్తానాబాద్‌కు వస్తుండగా సుగ్లాంపల్లి సబ్‌స్టేషన్ వద్ద రాజీవ్ రహదారిపై వీరి బైక్‌ను కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో లక్ష్మీ రెండు కాళ్లు, కనుకయ్య ఒక కాలు విరిగింది. తీవ్రంగా గాయపడిన వీరిని చికిత్స నిమిత్తం కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు.

రేషన్ అక్రమాలకు చెక్

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ-పాస్ విధానాన్ని వచ్చే నెల నుంచి అమల్లోకి తీసుక రావాలని నిర్ణయించింది. ఈ మేరకు జిల్లాలో ఉన్న రేషన్ డీలర్లందరికీ ఒక రోజు శిక్షణ ఇవ్వనున్నారు. రేషన్ బియ్యం అక్రమార్కుల పాలు కాకుండా ఉండేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తీసుకరానున్నారు. గత ఏడాది రంగారెడ్డి జిల్లాలో ప్రయోగాత్మకంగా ఈ విధానాన్ని చేపట్టగా సత్ఫలితాలు ఇవ్వడంతో రాష్ట్రమంతటా అమలు చేయాలని నిర్ణయించింది. ఆరు మాసాల క్రితం నుంచే అమలు కావాల్సి ఉండగా పౌరసరఫరాల కార్పొరేషన్‌లో నిధుల కొరత కారణంగా అమలులో జాప్యం జరిగింది. జిల్లాలో 413 మంది రేషన్ డీలర్లు ఉండగా 2,09,969 రేషన్ కార్డులు ఉన్నాయి. ఈ కార్డులపై 6,14,671 మంది ఉన్నారు. ప్రతి నెలా జిల్లాకు 3948.23 మెట్రిక్ టన్నుల బియ్యం, 2,11,031 అర కిలో చక్కర ప్యాకెట్లు కోటా కేటాయిస్తున్నారు. ఈ సరుకులను ప్రతి నెలా రేషన్ డీలర్లు పంపిణీ చేయాల్సి ఉంటుంది. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఉన్న రేషన్ కార్డులను రద్దు చేసి, మళ్లీ కొత్తగా కార్డులను జారీ చేసింది. అయితే గతంలో కంటే ఈ ప్రభుత్వం ఎక్కువ మొత్తంలో కార్డులను జారీ చేసింది. కుటుంబాల వార్షిక ఆదాయాన్ని పెంచడంతో ఒక్క ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాలకు మినహా అనేక మందికి రేషన్ కార్డులు అందాయి. గత ప్రభుత్వాల హయాంలో రేషన్ కార్డులపై ఒక వ్యక్తికి 4 కిలోలు, గరిష్ఠంగా 20 కిలోలకు మించకుండా బియ్యం పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వ హయాంలో ఒక వ్యక్తికి 6 కిలోల బియ్యాన్ని కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఎలాంటి పరిమితి లేకుండా ఇస్తున్నారు.

దీంతో గతంలో కంటే బియ్యం కోటా పెరిగింది. రూపాయికి కిలో చొప్పున ఇస్తుండడంతో 90 శాతానికి పైగా కార్డుదారులు రేషన్ షాపునకు వెళ్లి బియ్యం తెచ్చుకుంటున్నారు. మధ్య తరగతి, ఉన్న కుటుంబాలకు చెందిన వారు ఎక్కువగా సన్న బియ్యంతో వండిన భోజనాలే చేస్తున్నారు. రేషన్ బియ్యాన్ని బయట మార్కెట్‌లో అమ్ముకుంటున్నారు. మొదట ఈ బియ్యానికి మధ్య దళారులు కిలోకు 14 రూపాయల వరకు చెల్లించారు. ప్రస్తుతం 8 రూపాయలకే కొనుగోలు చేస్తున్నారు. మధ్యవర్తులు రేషన్ వినియోగదారుల నుంచి కొనుగోలు చేసి వాటిని మిల్లర్లకు విక్రయిస్తున్నారు. వారు ఇతర ప్రాంతాకు తరలిస్తున్నారు. కొందరు దళారులు మహారాష్ట్రకు బియ్యాన్ని పంపి అక్కడి నుంచి గోధుమలు, ఇతరత్రా వస్తువులను తీసుకుని వస్తున్నారు. వినియోగదారులు తీసుకోకుండా మిగిలిన బియ్యాన్ని కీ రిజిష్టర్‌లో రేషన్ డీలర్లు తీసుకున్నట్లు నమోదు చేసి బయట మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వంపై భారం పడుతోంది. దీనికి చెక్ పెట్టేందుకు బయోమెట్రిక్ విధానాన్ని అమల్లోకి తీసుకవస్తున్నారు.

రేషన్ షాపుల్లో బయోమెట్రిక్ యంత్రాలను ఏర్పాటు చేస్తారు. వాటిపై వేలి ముద్రలు వేసి సరుకులను తీసుకోవాల్సి ఉంటుంది. ఈ యంత్రాలకు రేషన్ వినియోగదారుల కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను అనుసంధానం చేస్తారు. దీంతో ఆటోమేటిక్ వేలిముద్రలు బయోమెట్రిక్‌కు అమర్చిన సాఫ్ట్‌వేర్‌కు వెళ్లిపోతాయి. వేలి ముద్రలు వేసి సరుకులను తీసుకపోవాల్సి ఉంటుంది. ఈ విధంగా వినియోగదారులు ఎంత మంది వచ్చి సరుకులు తీసుక పోతున్నారో తెలియనుంది. మరుసటి నెలకు రేషన్ కోటా కేటాయించే ముందు ఆయా షాపుల్లో ఎంత మంది సరుకులు తీసుకున్నారు, ఎంత స్టాక్ మిగిలింది, తదితర వివరాలు తెలుసుకుని వాటి ఆధారంగా సరుకులు కేటాయిస్తారు. బయోమెట్రిక్‌తో ప్రభుత్వానికి బియ్యం ఆదా కానున్నాయి. జిల్లాలో వచ్చే నెల నుంచి అమలు చేయనున్నారు. ఇందు కోసం 17, 18, 19 తేదీల్లో నియోజకవర్గాల వారీగా రేషన్ డీలర్లతో ఆయా మండలాల రెవెన్యూ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు.

పొన్నం అరెస్ట్‌కు నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో



పాఠశాలల్లో తరగతులు బహిష్కరణ చేసిన నాయకులు

సుల్తానాబాద్ : మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ అరెస్ట్‌ను నిరసిస్తూ మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేశారు. మెడికల్ కాలేజీ సాధన కోసం దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించి అరెస్ట్ చేసి ఆసుపత్రిలో చేర్చడాన్ని జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అంతటి అన్నయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముత్యం రమేష్ తదితరులు ఖండించారు. ఇందుకు నిరసనగా సుల్తానాబాద్ పట్టణంలో మంగళవారం బంద్‌కు పిలుపునిచ్చారు. అలాగే ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల తరగతులను బహిష్కరించారు. అనంతరం రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా రాజీవ్ రహదారిపై కాంగ్రెస్‌నేతలు రాస్తారోకో చేయడంతో ఇరువైపులా వాహనాల రాకపోకలు స్థంభించాయి. ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బందితో వచ్చిన ఆందోళన కారులను అదుపులోకి తీసుకుని రాస్తారోకోను విరమింపజేసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. ఆందోళనలో కూకట్ల గోపి, ఎండీ అమీనోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నం దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికం

పెద్దపల్లి టౌన్ : ఎన్నికల ముందు కేసీఆర్ ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు ఈ నెల 5న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేపట్టిన దీక్షను భగ్నం చేయడం అప్రజాస్వామికమని యువజన కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షుడు మంథెన నర్సింగ్, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు భుషనవేన సురేష్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. అన్ని ఉద్యమాలు మొదలుపెట్టిన కరీంనగర్‌ను మరిచాడన్నారు. తన అల్లుడి నియోజవర్గమైన సిద్దిపేట జిల్లాకు మెడికల్ కాలేజీ మంజూరు చేయించి పనులు మొదలు పెట్టారన్నారు. తెలంగాణకు గుండెలాంటిది కరీంనగర్ అని తరుచు వాఖ్యానించిన కేసీఆర్ ఏలా మరిచిపోయారని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో ఏ ఒక్క దానిని పూర్తి స్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన కొనసాగుతుందన్నారు. రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు.

10న జాగృతి కార్యకర్తల సమావేశం

పెద్దపల్లి టౌన్ : ఈ నెల 10న మండలంలోని రాఘవాపూర్ రెడి ్డఫంక్షన్ హాల్‌లో రెడ్డి జాగృతి కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రెడ్డి కులస్తులు వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల్లో దమాషా ప్రకారం రెడ్డిలకు కూడా అందించాలని కోరారు. అలాగే విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధిల్లో రెడ్డి యువతకు అవకాశం కల్పించాలన్నారు. ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి రెడ్డి కుల బంధావులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశ అనంతరం పెద్దపల్లి జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యువతి ఆత్మహత్య

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని మార్కండేయకాలనీకి చెందిన కోట మౌనిక(17) మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పురుగుల మందు తాగిన వెంటనే కుటుంబసభ్యులు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించగా పరిస్థితి విషమించడంతో 108 ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ డాక్టర్లు పరిశీలించి మౌనిక మృతిచెందినట్లు నిర్ధారించారు. కాగా మౌనిక తన ఇంటి సమీపంలో ఉంటున్న ఓ భవన నిర్మాణ కార్మికుడు ప్రేమించుకున్నారు.

ఈ నెల 3న వీరిద్దరూ ఇల్లు విడిచి వెళ్లిపోయారు. ఈ మేరకు మౌనిక తల్లితండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ నెల 5న ప్రేమజంట తిరిగి సుల్తానాబాద్ చేరింది. ఎవరింటికి వాళ్లు వెళ్లిపోయారు. ఇంతలో మౌనిక మంగళవారం ఆత్మహత్యకు పాల్పడింది. పెళ్లికి పెద్దలు నిరాకరించారనే కారణం అయివుంటుందని అనుమానిస్తున్నారు.

పిల్లల్లో నట్టలు రావడం సహజం



మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి భిక్షపతి

పెద్దపల్లి టౌన్ : ఏడాది నుంచి 19 ఏళ్ల వయస్సు పిల్లలకు నులిపురుగులు రావడం సహజమని డీఎంహెచ్‌వో బిక్షపతి అన్నారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నులి పురుగులు ఉండడంతో పోషకాహారం అందపోవడం వల్ల రక్తహీనత, కడుపు నొప్పి, వాంతులు విరేచనాలు తదితర వ్యాధుల ఇబ్బందులు కల్గిస్తాయన్నారు. దీంతో తీసుకున్న ఆహారంలోని పోషక పదార్థాలను నట్టలు తిని వేస్తాయస్నారు. శరీరానికి పోషక పదార్థాలు అందక ఉత్సహం కోల్పోయి మజ్జు పెరుగుతుందన్నారు. ఆటల్లో ఆసక్తి చూపేందుకు ముందుకు రాలేక పోతారన్నారు. ఈ నెల పదిన నిర్వహించే నులిపురుగుల నివారణ దినోత్సవం నాడు ఈ వయస్సు పిల్లలకు నులి పురుగుల నివారణ మాత్రలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం జిల్లాలో లక్షా 94 వేల 329 మంది 19 ఏళ్లలో పిల్లలున్నారన్నారు. ఇందులో ఐసిడిఏలో 48910 మంది, వివిధ పాఠశాలలు, కాలేజీల్లో లక్షా 38 వేల 335 మంది, 8474 మంది పిల్లలు బయట ఉన్నారన్నారు. మండాలనికి ఒక్కో మెడికల్ ఆఫీసర్‌ను నియమించి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సూపర్ వైజర్లు అన్ని ప్రభుత్వం, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజీలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఇళ్లలో తిరిగి నులి నివారణ మాత్రలు అందిస్తారని పేర్కొన్నారు. ఆల్‌బెండజోల్400 ఎంజీ అనే ఈ మాత్రలు బయట ఎక్కడా దొరకవన్నారు. వీటి వల్ల ఏలాంటి దుష్ప్రభావం ఉండదని, ఈనెల పదిన 1 నుంచి 19 ఏళ్ళ వయస్సు పిల్లలందరికి తప్పకుండా వేయించాలని కోరారు. వేయించని వారుంటే మళ్లీ 23న మాత్రలు వేసుకోవాలన్నారు. ఇందుకు ప్రైవేట్ విద్యా సంస్థలు సహకరించడం లేదన్నారు. బుధవారం కలెక్టరెట్ నుంచి నులి పురుగుల నివారణపై ఐబీ గెస్ట్‌హౌజ్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే 9 నెలల నుంచి 15 ఏళ్ల వయస్సు పిల్లలకు ఈ నెల 17 నుంచి, ఐదు వారాల పాటు రుబెల్లా టీకాలు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ టీకా వల్ల తట్టు, రుబెల్లా వ్యాధులు నయం అయ్యి శరీంరంలో వ్యాధి నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. ఈ వయస్సు పిల్లలు 1,68,482 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. ఇందులో ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రెండు కార్యక్రమాలు 100 శాతం లక్ష్యంగా పెట్టుకొని సిబ్బందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. యశోద, రాజు, బాబా తదితరులు పాల్గొన్నారు.

మెగా ర్యాలీ కరపత్రం ఆవిష్కరణ

పెద్దపల్లి టౌన్ : స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14న జాతీయ జెండాలతో చేపట్టే మెగా ర్యాలీ కరపత్రాన్ని మంగళవారం సీఐ ఎడ్ల మహేశ్, ఎస్సై జగదీష్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎడ్ల మహేశ్ మాట్లాడుతూ దేశ సమైఖ్యత, సమగ్రతలను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సుమారు 20 వేల జెండాలతో పట్టణంలోని జూనియర్ కాలేజీ మైదానం నుంచి ర్యాలీ ప్రారంభించి అయ్యప్ప టెంపుల్, అమర్‌నగర్, పెద్దమసీద్, జెండా, కమాన్ చౌరస్తా మీదుగా తిరిగి కాలేజీ మైదానం చేరుకుంటుందన్నారు. మేరా భారత్ మహన్ అంటూ నినదిస్తూ ర్యాలీ కొనసాగుతుందన్నారు. ఉదయం 9 గంటలకు కాలేజీ గ్రౌండ్‌కు చేరుకోవాలని సూచించారు.

జాతీయ బేస్‌బాల్ చాంపియన్‌గా శ్రీపాల్

పెద్దపల్లి కల్చరల్: పెద్దపల్లి ట్రినిటి ప్రైమరీ పాఠశాల విద్యార్థి శ్రీపాల్ జాతీయ బేస్‌బాల్ చాంపియన్‌గా ఎంపికైనట్లు పీఈటీ షఫీ తెలిపారు. పంజాబ్‌లోని పాటియాలలో జరుగు 3వ జూనియర్ నేషనల్ బేస్‌బాల్ చాంపియన్‌షిప్-2017కు ఎంపికై పాల్గొనబోతున్నట్లు పేర్కొన్నారు. కాగా శ్రీపాల్‌ను ట్రినిటి విద్యాసంస్థల చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి ప్రశంసించారు.

హరితహారం లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టరేట్ : హరితహారంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని సీఎస్ ఎస్‌పీ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో హరితహారంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని, ఈ కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను కాపాడాలన్నారు. ప్రతిమొక్కకు జియో టాగింగ్ పూర్తి చేయాలని, ప్రతి మొక్క ఎదుగుదలపై శ్రద్ధ వహించాలని సూచించారు. నాటే ప్రతి మొక్కకు ట్రీగార్డు ఏర్పాటు చేయాలని, మొక్కలు నాటడం ఎంత ముఖ్యమో నాటిన మొక్లను రక్షించడం అంతే ముఖ్యమని అన్నారు. జిల్లాలోని అధికారులు వారి శాఖల వారిగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేసి హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, దీనిలో ప్రజలను భాగస్వామ్యం చేసి అధికారులు ముందుకు వెళ్లాలన్నారు.ప్రజలకు ఏ మొక్కలు అవసరం అయితే ఆ మొక్కలు వారికి అందించాలన్నారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ ఆసుపత్రి, ప్రభుత్వ పాఠశాలలో మొక్కలను నాటాలని పేర్కొన్నారు. మొత్తం హరితహారంలో 250 కోట్ల మొక్కల పెంపకం లక్ష్యంగా చేసుకున్నామన్నారు. దీని దశల వారిగా పూర్తి చేస్తున్నామన్నారు. దీనిని విజవంతం చేసి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఇన్‌చార్జి కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డి, డీఎఫ్ఓ కృష్ణమాచారి, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు



	వెన్‌కాబ్	సుగుణ
ఫారం ధర	85.00	90.00
విత్‌స్కిన్	136.00	136.00
స్కిన్‌లెస్	160.00	166.00
బోన్‌లెస్	300.00	320.00

కోడిగుడ్ల ధరలు

రైతు ధర	(100)	340.00
రిటేల్	(100)	360.00

కోడి పందేలు ఆడుతున్న 17 మంది అరెస్టు

ఆరు పందెం కోళ్లు, 17 మోటార్ బైక్‌లు, రూ.50,500 నగదు స్వాధీనం



నిందితుల అరెస్టు చూపిస్తున్న ఎస్పీ

ఆంధ్రజ్యోతి, జగిత్యాల : వెల్గటూర్ మండలం స్తంభంపెల్లిలో కోడి పందేలు ఆడుతూ పట్టుబడిన 17 మంది నిందితులను జిల్లా ఎస్పీ అనంత శర్మ మంగళవారం అరెస్టు చూపించారు. జగిత్యాలలోని ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి శివారు ప్రాంతంలో పెద్ద ఎత్తున కోడి పందేలు ఆడుతున్నారు. దాదాపు 100 మందికి పైగా జనం ఆ పందేలను చూసేందుకు వెళ్లారు. అయితే ఎస్పీ అనంతశర్మకు సోమవారం సాయంత్రం కోడి పందేలు ఆడుతున్నట్లు సమాచారం అందింది. దీంతో ఆయన ధర్మపురి సీఐ శ్రీనివాస్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన వెల్గటూర్ ఎస్సై వెంకటేశ్వర్లును అప్రమత్తం చేశారు. ఎస్సై వెంకటేశ్వర్లు పోలీసులతో కలిసి కోడి పందేలు ఆడుతున్న స్థావరంపై దాడి చేశారు. దీంతో 17 మంది పట్టుబడగా, మరో 8 మంది పారిపోయారు. ఇందులో ఓ ఎంపీటీసీ కూడా ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు. వారి వద్ద నుంచి 16 సెల్‌ఫోన్‌లు, 17 మోటార్ సైకిళ్లతో పాటు రూ.50,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆరు పందెపు కోళ్లు పట్టుబడగా, మరికొన్ని పందెపు కోళ్లతో నిందితులు పారిపోయారు. రెండు కత్తులను కూడా స్వాధీనం చేసుకున్నారు. కోడి పందేలను హైకోర్టు నిషేధించిందని, సహజంగా సంక్రాంతి, దసరా పండుగ సందర్భంగా ఆడుతుంటారని, స్తంభంపెల్లికి ఆ చరిత్ర కూడా ఉందని ఎస్పీ అనంత శర్మ వెల్లడించారు. జంతువులను హింసించడం నేరమని, సెక్షన్ 9 1 బి కింద కేసు పెట్టడంతో పాటు గేమింగ్ యాక్ట్ కింద కూడా కేసు నమోదు చేశామని తెలిపారు. పారిపోయిన నిందితులను కూడా పట్టుకుంటామన్నారు.

ఈ సందర్భంగా కోడి పందేలు ఆడుతున్నవారిని పట్టుకున్న ఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి సీఐ శ్రీనివాస్, ఎస్సై వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని మహిళ మృతి

పెద్దపల్లిటౌన్: మండలంలోని రంగంపల్లి ఆర్టీఏ కార్యాలయం వద్ద సోమవారం అర్ధరాత్రి దాటిన తరువాత గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి గుర్తు తెలియని మహిళ మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం జరిగిన సమయం సరిగ్గా తెలియరానప్పటికీ మొదటి వాహనం ఢీకొట్టగానే మహిళ మృతి చెంది రోడ్డుపై పడి ఉంది. రాత్రి వాహనాల రాక పోకలు ఎక్కువగా ఉండడంతో మరి కొన్ని వాహనాలు మహిళపై నుంచి పోవడంతో మృతదేహం నుజ్జునుజ్జయ్యింది. తెల్లవారు జామున అటువైపుగా వస్తున్న వ్యక్తి పెద్దపల్లి ఎస్ఐ జగదీష్‌కు సమాచారం ఇచ్చారు. అక్కడికి చేరుకున్న పోలీసులు అవశేషాలను పెద్దపల్లి ప్రభుత్వాస్పత్రికి తీసుకువచ్చారు. మహిళకు సంబంధిన వారు ఎవరు రాలేదు. వయస్సు కూడా గుర్తించలేని పరిస్థితి నెలకొంది. నడుముకు చిల్లర నాణేలు కట్టుకుని ఉన్నట్లు, రెండు జాకెట్లు వేసుకున్నట్లు గుర్తించిన పోలీసులు మతిస్థిమితం కోల్పోయిన మహిళగా ప్రకటించారు. బుధవారం ఉదయం వరకు శవాన్ని ఇక్కడే ఉంచి మహిళ తాలుకు వ్యక్తులు ఎవరు రాకపోతే నగరపంచాయతీకి అప్పగించి ఖననం చేయిస్తామని ఎస్సై తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య

మృతిపై పలు అనుమానాలు



ఆత్మహత్యకు పాల్పడ్డ అఖిల

ధర్మపురి: ధర్మపురి మండలంలోని పెద్దనక్కలపేట గ్రామపంచాయితీ పరిధిలో గల దుబ్బలగూడెంలో మ్యాకల అఖిల (16) అనే పదవ తరగతి విద్యార్థిని మంగళవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. మండల కేంద్రంలో గల కేజీబీవీలో చదువుతున్న అఖిల ఇటీవల జాండీస్‌తో బాధపడుతుండగా ఆగస్టు 1న తల్లి లక్ష్మి ఆసుపత్రిలో వైద్యం చేయించడం కోసం ఇంటికి తీసుకొచ్చింది. తల్లిదండ్రులు మంగళవారం గ్రామంలో కూలీ పనులకు వెళ్లారు. సాయంత్రం తల్లి లక్ష్మి ఇంటికి వచ్చి చూసే సరికి అఖిల ఇంట్లో ఫ్యాన్‌కు ఉరివేసుకుని మృతి చెంది ఉంది. అఖిల మృతి పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విషయం తెలుసుకున్న ఎస్ఐ రామక్రిష్ణ గ్రామానికి చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. అఖిల మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. మొబైల్ ఫోన్‌లో కాల్స్ డాటా సేకరిస్తున్నారు. రాత్రి వరకు ఆత్మహత్యకు గల కారణాలు తెలియరాలేదు.

అటవీ ప్రాంతంలో చిరుతపులి కళేబరం

● పరిశీలించిన మెట్‌పల్లి సబ్ కలెక్టర్, ఫారెస్టు అధికారులు ● అనారోగ్యమే కారణమంటున్న అధికారులు



చిరుతపులి కళేబరాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ ముషారఫ్ అలీ

ఇబ్రహీంపట్నం: మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులో గల అటవీ ప్రాంతంలోని చిన్నయ్య, పెద్దయ్య లొద్ది సమీపంలో మంగళవారం ఓ చిరుత పులి కళేబరం లభించింది. సంఘటన సమాచారం తెలుసుకున్న మెట్‌పల్లి సబ్ కలెక్టర్ ముషారఫ్ ఫారుఖ్ అలీ, జిల్లా ఫారెస్టు అధికారి రమేశ్ హుటాహుటిన రాజేశ్వర్‌రావుపేటకు వచ్చి చిరుతపులి కళేబరాన్ని పరిశీలించారు. అనారోగ్యం కారణం వల్లే చిరుత పులి మరణించి ఉంటుందన్న అనుమానాలను అధికారులు వ్యక్తం చేశారు. మండలంలోని రాజేశ్వర్‌రావుపేట శివారులోని అటవీ ప్రాంతంలో గల చిన్నయ్య, పెద్దయ్య లొద్ది ప్రాంతంలో హరితహారం పనులను పర్యవేక్షించడానికి గ్రామ పంచాయతీ సెక్రటరీ తిరుపతి, ఈజీఎస్ ఫీల్డు అసిస్టెంట్ శ్రీనివాస్‌లు వెళ్లారు. ఆ సమయంలో చిన్నయ్య, పెద్దయ్య లొద్ది వద్ద అనుమానస్పదస్థితిలో సుమారు మూడు సంవత్సరాల వయస్సు గల ఓ చిరుత పులి కళేబరం పడిఉండడాన్ని గమనించారు. వెంటనే విషయాన్ని అధికారులకు అందించారు. ఫారెస్టు బీటు అధికారి సురేశ్ చేరుకొని పరిస్థితిని పరిశీలించి సమాచారాన్ని జిల్లా ఉన్నతాధికారులకు చేరవేశారు. వెంటనే మెట్‌పల్లి సబ్ కలెక్టర్, జిల్లా ఫారెస్టు అధికారి, పశువైద్యాధికారి మనీషా వచ్చి కళేబరాన్ని పరిశీలించారు. పంచనామా నిర్వహించి మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. కళేబరాన్ని హైద్రాబాద్‌లోని ప్రత్యేక ల్యాబ్‌కు తరలించి వివరాలు సేకరిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. అయితే గుర్తు తెలియని వ్యక్తులు వేసిన ఉచ్చులో చిక్కుకొని చిరుత మృతి చెంది ఉంటుందన్న అనుమానాలు సైతం చోటుచేసుకున్నాయి. ఈ ఘటనతో రాజేశ్వర్ రావుపేట శివారులో చిరుత కళేబరం లభించిడం స్థానికంగా కలకలం రేపింది. ప్రతినిత్యం ఈ పరిసర ప్రాంతంలో పలువురు వ్యవసాయ కూలీలు, రైతులు, పశువుల కాపరులు సంచరిస్తుంటారు. తొలిసారిగా చిరుత సంచారం వ్యవహారం వెలుగులోకి రావడం మండలంలో చర్చనీయాంశమైంది.

దాడి కేసులో ముగ్గురికి జైలుశిక్ష

కరీంనగర్ లీగల్: చిన్న తగదాలో ఒక వ్యక్తిని కర్రలతో కొట్టి గాయపర్చడంతో అతను చనిపోయిన నేరంలో నిందితులైన మంచినీల్ల సూర్యబాబు (35), మంచినీల్ల కుమారస్వామి (26), మంచినీల్ల లింగయ్య (55)లకు ఆరు నెలల జైలు శిక్ష ఒకొక్కరికి 25 వేల రూపాయల జరిమాన విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎవి పార్ధసారధి మంగళవారం తీర్పునిచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం వెల్గటూర్ మండలం అంబారిపేటకు చెందిన బొర్లకుంట నర్సయ్య, కనకయ్యలు అన్నదమ్ములు.

వీరి ఇంటి వెనకాల భూమిని అదే గ్రామానికి చెందిన మంచినీల్ల లింగయ్య అతనికు మారులు సూర్యబాబు, కుమారస్వామిలుకొన్నారు. దానిలో పండ్ల చెట్లు పెట్టారు. ఆ చెట్లు పెద్దగై ఆ చెట్టు కొమ్మలు నర్సయ్య ఇంటిపైకి వచ్చాయి. దాంతో నర్సయ్య చెట్లకొమ్మలు కొట్టి వేయాలని పలుమార్లు లింగయ్య కుటుంబసభ్యులకు తెలిపినా ఫలితం లేకపోయింది. 2014 సెప్టెంబర్ 10న చెట్లకొమ్మలు నరకాలని తీవ్రంగా హెచ్చరించిన నర్సయ్య, కనకయ్యలపై లింగయ్య అతని కొడుకులు సూర్యబాబు, కుమారస్వామి కర్రలతో దాడి చేసి గాయపర్చారు. తీవ్ర గాయాలతో ఉన్న వారిని ఆస్పత్రికి తరలించగా నర్సయ్య చికిత్స పొందుతూ చనిపోయాడు.

ఈ సంఘటనపై మృతుడి తల్లి లక్ష్మి ఫిర్యాదుపై వెల్గటూర్ పోలీసులు కేసు నమోదు చేయగా పెద్దపల్లి సీఐ ప్రశాంత్‌రెడ్డి దర్యాప్తు జరిపారు.

గల్ఫ్ మోసాలకు పాల్పడుతున్న ఇద్దరి అరెస్టు

కోరుట్ల: గల్ఫ్ మోసాలకు పాల్పడుతూ అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తున్న ఇద్దరు వ్యక్తులను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో నిందితుల అరెస్టు చూపుతూ సీఐ రాజశేఖర్ రాజు, కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్ నిందితుల వివరాలను వెల్లడించారు. కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాదర్ అను వ్యక్తి కొన్ని రోజులుగా పలువురిని గల్ఫ్ దేశాలకు పంపిస్తూ డబ్బులు అధిక మొత్తంలో వసూలు చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో కథలాపూర్ మండలం కలికోట గ్రామానికి చెందిన ఓ మహిళను గల్ఫ్ దేశానికి పంపించగా అక్కడ మోసం జరిగినట్లు గ్రహించిన మహిళ స్వదేశానికి తిరగి వచ్చింది. తిరిగి గంగాధర్‌కు పరిచయమైన దొబ్బల బాబు అను వ్యక్తి సహాయంతో మరోమారు గల్ఫ్ దేశానికి వెళ్లింది. అక్కడ మరోమారు మోసానికి గురైనట్లు గ్రహించిన సదరు మహిళ కోరుట్ల పోలీసులను ఆశ్రయించింది. ఈ నేపథ్యంలో కోరుట్ల పోలీసులు కేసు దర్యాప్తు చేశారు. ఈ నేపథ్యంలో మోసానికి పాల్పడుతున్న కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన దువాల్ల గంగాధర్, దిబ్బల బాబులపై కేసు నమోదు చేశారు. కోరుట్ల పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఇద్దరి నిందితుల అరెస్టును చూయించారు. కేసు పరిశోధనలో చాకచక్యంగా వ్యవహరించిన కోరుట్ల, కథలాపూర్ ఎస్ఐలు కృష్ణకుమార్, అరిఫ్ అలీఖాన్‌లను కోరుట్ల సీఐ రాజశేఖర్ రాజు అభినందించారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సినీ, రాజకీయ, న్యాయ, ఉన్నత విద్యా రంగాల వారికి ఆర్థికంగా అనుకూలిస్తుంది. ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ప్రయాణాలు, చర్చలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): బంధు, మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ప్రదర్శనలు, సభలకు అనుకూలం. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల వైఖరి గురించి ఆలోచిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు.



మిథునరాశి:(మే21-జూన్21): పెద్దలతో సమావేశాలు ఉల్లాసం కలిగిస్తాయి. వృత్తి, ఉద్యోగాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.



కర్కాటకరాశి:(జూన్22-జూలై23): వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. పెట్టుబడులకు సంబంధించిన వివరాలు సేకరిస్తారు. సంకల్పం ఫలిస్తుంది.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. మ్యూచ్యువల్ ఫండ్స్, బ్యాంకు లావాదేవీలు లాభిస్తాయి. ఆర్థిక వ్యవహారాలపై స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. ఆత్మావలోకనం చేసుకునేందుకు తగిన సమయం.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, బృందకార్యక్రమాల్లో పాల్గొంటారు. దూర ప్రాంతాల్లో ఉన్న వ్యక్తులతో అనుబంధం ఏర్పడుతుంది.భాగస్వామి గురించి ఆలోచిస్తారు. కొత్త పరిచయాలు లక్ష్య సాధనకు తోడ్పడతాయి.



తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆస్పత్రులు సందర్శిస్తారు. వైద్యం, హోటల్, రిటైల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఆహార నియమాలు పాటిస్తారు.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ప్రముఖులతో వేడుకల్లో పాల్గొంటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. ఆర్థిక విషయాల్లో సంకల్పం నెరవేరుతుంది. చిట్‌ఫండ్‌లు, డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడిగా ఉంటుంది. ఇంటికి అవసరమైన వస్తువుల రవాణాకు అనుకూలం. బదిలీల విషయంలో వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యం సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): సోదరీ సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. చిరకాల మిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది. సన్నిహితుల స్టేషనరీ, రవాణా, బోధన, ఏజెన్సీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామ్యాలు లాభిస్తాయి. స్నేహ పరిచయాల ఆధారంగా ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువుల కొనుగోలు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగ సంస్థలు, పరిశ్రమలు, వైద్య రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి. కొత్త ప్రాజెక్టులు ప్రారంభానికి అనుకూల సమయం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఎత్తిపోతల ద్వారా ఎస్సారెస్పీకి పునరుజ్జీవం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, కరీంనగర్)

ఉత్తర తెలంగాణ జిల్లాల వరప్రదాయిని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు కొద్ది సంవత్సరాలుగా వట్టిపోతున్నది. గలగలా పారే గోదావరి ఈ ప్రాజెక్టు కాలువల ద్వారా తమ పంటపొలాలకు చేరి సిరులు పండిస్తాయని భావించిన రైతులు ఆయకట్టుకు నీరందక అప్పులపాలవుతున్నారు. ప్రాజెక్టును ప్రారంభించి యాభై ఏళ్లు పూర్తయినా ఆయకట్టు చివరి భూములకు సాగు నీరందడం లేదు. నిర్దేశిత ఆయకట్టుకు నీరందకుండానే ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 112 టీఎంసీల నుంచి 90 టీఎంసీలకు, చివరకు 80 టీఎంసీలకు పడిపోయింది.



● వరద కాలువే కీలకం..

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు నిండిన సందర్భాల్లో వరద నీటిని వృథాగా పోనివ్వకుండా మధ్య, దిగువ మానేరులకు తరలించడానికి ఉద్దేశించి తవ్విన వరదకాలువ ద్వారా దశాబ్ధంలో మూడుసార్లు మినహా నీరు వదిలింది లేదు. వట్టిపోతున్న శ్రీరాంసాగర్‌కు వరద కాలువే ఇప్పుడు జలకళను సంతరింపజేసి పునర్జీవాన్ని ఇవ్వనున్నది. శ్రీరాంసాగర్‌కు, ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన ఉన్న గోదావరి జలాలను వినియోగించుకొని తెలంగాణ జిల్లాలన్నింటిని సస్యశ్యామలం చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నుంచి రూపుదిద్దుకున్న ప్రాజెక్టుల రీ-డిజైనింగ్ ఇప్పుడు మరో కొత్త ఆలోచనకు పురుడు పోసి శ్రీరాంసాగర్‌కు జలకళను తీసుకువస్తున్నది. వృథాగా ఉన్న వరద కాలువను ఉపయోగించుకొని ఎస్సారెస్పీకి దిగువ నీటిని మళ్లించి దానికి పునర్జీవం చేయడం ద్వారా 9 లక్షల 73 వేల ఎకరాలకు సాగునీరందివ్వాలని ప్రభుత్వం భావిస్తున్నది.

● కాళేశ్వరం నుంచి రివర్స్ పంపింగ్

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అన్నారం, సుందిల్ల, ఎల్లంపల్లి బ్యారేజీల ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో తీసుకొని వచ్చి వరద కాలువలో వేసి మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యాంలతోపాటు మల్లన్నసాగర్, తదితర రిజర్వాయర్లను నింపాలని తొలుత భావించారు. ఆ తర్వాత ఇదే వరద కాలువ ద్వారా రివర్స్ పంపింగ్ విధానంలో శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కూడా నీరును తీసుకవెళ్లవచ్చుకదా అనే ఆలోచనకు వచ్చారు. నీటి పారుదలశాఖ మంత్రి హరీష్‌రావు పలు విడతలుగా ఎస్సారెస్పీ, కాళేశ్వరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్లు, ఇతర ఇంజనీరింగ్ అధికారులతో చర్చించి, ఎత్తిపోతల పథకానికి రూపకల్పన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి ఎల్లంపల్లి ద్వారా వరదకాలువలోకి రోజుకు రెండు టీఎంసీల చొప్పున ఎత్తిపోయనున్న నీటి నుంచి ఒక టీఎంసీని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించాలని తలపెట్టారు.

● ఎల్లంపల్లి నుంచి వచ్చే నీరు ఎస్సారెస్పీ వరద కాలువలో 102వ కిలో మీటర్ వద్ద కలుపుతారు. దీని నుంచి మిడ్ మానేరుకు గ్రావిటీ ద్వారా నీరు వెళ్తుంది. ఈ పాయింట్ వద్దే ఇదివరకే క్రాస్ రెగ్యులేటర్ ఉంది.

● దీనిపైన 99వ కిలోమీటర్ వద్ద పంపుహౌస్‌ను నిర్మించి 250 క్యూమెక్స్(8828.6 క్యూసెక్కులు) నీటిని 10 మీటర్ల మేర లిఫ్టు చేస్తారు. ఆ తర్వాత మరో రెండు దశల్లో ఎత్తిపోతలు చేపట్టి శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 102వ కిలో మీటర్ నుంచి 33 మీటర్ల ఎత్తున నీటిని లిఫ్టు చేయాల్సి ఉంటుంది. ఇందుకోసం మూడు చోట్ల ఎత్తిపోతల పథకాలు చేపట్టడానికి 1061 కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనా వేశారు. ఇందుకోసం 156 మెగావాట్ల విద్యుత్ కూడా అవసరమవుతుంది.

● మూడు పంపుహౌస్‌లలో 6.5 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఎనిమిది పంపుల చొప్పున అమర్చి పైకి నీటిని తరలిస్తారు.

● వరద కాలువ 68వ కిలోమీటర్ వద్ద, 34వ కిలోమీటర్ వద్ద, 0.10 కిలోమీటర్ వద్ద మూడు పంపుహౌస్‌లను నిర్మించి రోజుకు ఒక టీఎంసీ నీటిచొప్పున 60 రోజుల్లో 60 టీఎంసీల నీరును శ్రీరాంసాగర్ లో ఎత్తిపోస్తారు.

● పది నెలల కాలంలో పూర్తి చేసి 2018 వర్షాకాలంలో ఎస్సారెస్పీకి జలకళ తీసుకువచ్చి ఆయకట్టు మొత్తానికి నీరందించాలని ప్రభుత్వం భావిస్తున్నది. 1,061 కోట్లతో నిర్మించనున్న పనులకు ఇప్పటికే టెండర్లు పిలిచారు.

● రేపు శంకుస్థాపన

ఈ పునర్జీవ ప్రాజెక్టు పనులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ నెల 10న శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా పోచంపాడ్‌లో భారీ బహిరంగ సభను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ ప్రాజెక్టు పునర్జీవ సభ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. కరీంనగర్, ఆదిలాబాద్, వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల నుంచి కూడా ఈ సభకు రైతులను తరలించేందుకు ఆయా జిల్లాల మంత్రులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు.

● ఉమ్మడి జిల్లాకు వరం...

ఎస్సారెస్పీ పునర్జీవ ప్రాజెక్టుతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు అత్యధిక లబ్ధి చేకూరనున్నది. కాకతీయ కాలువ కింద 9 లక్షల పైచిలుకు ఎకరాల ఆయకట్టు ఉండగా 5 లక్షల 73 వేల ఎకరాలు ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన రైతులవే. వరంగల్, నల్గొండ, ఖమ్మం జిల్లాల ఆయకట్టు మరో 3.25 లక్షల ఎకరాలు ఉంటుంది. కాకతీయ కాలువ ఆధునీకరణ, కాళేశ్వరం ప్రాజెక్టు నీటితో ఎస్సారెస్పీ నింపడం ద్వారా రెండు పంటలకు నీరందుతుందనే ధీమా జిల్లా రైతుల్లో వ్యక్తమవుతున్నది.

● కాకతీయ కాలువ ఆధునికీకరణకు రూ. వెయ్యి కోట్లు

మరోవైపు ధ్వంసమైపోయిన శ్రీరాంసాగర్ కాలువలను ఆధునీకరించడానికి ప్రధానంగా ప్రాజెక్టు దిగువ నుంచి ప్రారంభమయ్యే కాకతీయ కాలువ ఆధునికీకరణకు వెయ్యి కోట్లతో ప్రభుత్వం ప్రతిపాదనలు సిద్ధం చేసింది. ఈ కాలువ కింద కరీంనగర్, వరంగల్, నల్గొండ, ఖమ్మం ఉమ్మడి జిల్లాల ఆయకట్టు ఉన్నందువల్ల ఆ ఆయకట్టు మొత్తానికి చివరి వరకు నీరందే అవకాశం కలుగుతుంది. శ్రీరాంసాగర్‌కు ఎగువన బాబ్లీతోపాటు మరో 50కిపైగా ఆనకట్టలు నిర్మించడంతో ప్రతిఏటా 30 నుంచి 40, 50 టీఎంసీలకు మించి నీరు వచ్చి చేరడం లేదు. దీంతో ప్రతిఏటా ఎస్సారెస్పీ నిర్దేశిత ఆయకట్టులో సగం కూడా సాగులోకి రావడం లేదు. శ్రీరాంసాగర్ పునర్జీవ ప్రాజెక్టుతో 60 రోజుల్లో 60 టీఎంసీల నీరు రివర్స్ పంపింగ్ చేయడం ద్వారా ప్రాజెక్టు ఎప్పుడూ నిండుగా ఉంటుంది. దీంతో నిర్దేశిత ఆయకట్టు మొత్తానికి నీరందే అవకాశం కలుగుతుంది.

నేరెళ్ల బాధితులకు
అండగా ఉంటాం: మంత్రి కేటీఆర్



బాధితుడితో మాట్లాడుతున్న కేటీఆర్

వేములవాడ: నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని, ఈ సంఘటన జరగడం దురదృష్టకరం, భాధాకరమని పురపాలక, ఐటీ శాఖ మంత్రి కె తారకరామారావు అన్నారు. వేములవాడ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన అనంత రం సంగీత నిలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నేరెళ్ల లాంటి సంఘటన జరగాలని ఎవరూ కోరుకోరని, ఇలాంటి ఘటనలను టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రోత్సహించదన్నారు. క్షణికావేశంలో జరిగిన ఘటనలో లారీలను తగులబెట్టారని, ఇదే క్ర మం లో పోలీసులు కేసులు పెట్టారని అన్నారు. యాభై ఏళ్ల కాలంలో ఇసుక ద్వారా ప్రభుత్వానికి ఎంత ఆదాయం వచ్చిందో తాము అధికారంలోకి వచ్చిన మూడేళ్ల కాలంలో అంతకుమించిన ఆదాయం వచ్చిందని, అలాంటప్పుడు ఇసుక మాఫియా అని ఎలా అంటారని ప్రశ్నించారు. మిడ్ మానేరు ప్రాజెక్టులో నీటిని నిల్వ చేయడానికి వీలుగా ఇసుకను ఖాళీ చేయిస్తున్నామని, నీళ్లు నిల్వ ఉంచితే ఇసుక తీయడం సాధ్యం కాదని అన్నారు. ఇసుక వాహనాల రద్దీ పెరిగిందని, ప్రమాదాలు జరుగుతున్న మాట వాస్తవమని అన్నారు. క్షణికావేశంలో లారీలను తగలబెట్టిన క్ర మంలో పోలీసులు కేసులు పెట్టారని, వారిలో దళితులు, ఎస్టీలు, బీసీలు, ఉన్నారని, ఇందులో దళిత కోణం, ఇసుక కోణం అంతకంటే లేదని అన్నారు. బాధితులతో మాట్లాడినపుడు వారెవ్వరూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కానీ, దళితులకు సంబంధించిన సమస్యగా మాట్లాడలేదని, పోలీసులు తమను హింసించారని, ఆ అధికారం వారికి ఎవరు ఇచ్చారని అడిగారన్నారు. ఈ ఘటనపై డీఐజీతో విచారణ జరుగుతుందని, నివేదిక రాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని వారికి చెప్పామని, ఆ మాటకు కట్టుబడి ఉంటామన్నారు. అన్ని పార్టీల నాయకులు వచ్చి విమర్శలు చేసి రాజకీయ లబ్ధి పొందే ప్రయత్నం చేశారని, వారు దుమ్మెత్తిపోసినా వారి తిట్లు ఎప్పుడూ దీవేనలగానే భావిస్తామన్నారు. నేరెళ్ల బాధితులకు ప్రభుత్వం తరుపున మెరుగైన వైద్యం అందించడానికి అభ్యంతరం లేదని, హైదరాబాద్ తీసుకవెళ్లి వైద్య సేవలు అందించడానికి, అవసరమైన న్యాయపరమైన చర్యలు తీసుకునేవిధంగా వారి న్యాయవాదులతో మాట్లాడుతామని మంత్రి కేటీఆర్ అన్నారు. జరగని తప్పును తప్పుగా చిత్రీకరించవద్దని మీడియాకు విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందించి మళ్లీ మాకే ఓటు వేయాలని కోరే కుసంస్కారం తనకులేదన్నారు. సమావేశంలో వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు, మంథని ఎమ్మెల్యే పుట్ట మధు, టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ కృష్ణభాస్కర్, నగరపంచాయతీ చైర్‌పర్సన్ నామాల ఉమ పాల్గొన్నారు.

'పొన్నం' దీక్ష భగ్నం...

ఆంధ్రజ్యోతి, ప్రతినిధి, కరీంనగర్: కరీంనగర్‌లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు కోసం టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను మంగళవారం వేకువ జామున పోలీసులు భగ్నం చేశారు. ఆనంతరం ఆయనను ఆసుపత్రికి తరలించి చికిత్సను అందిస్తున్నారు. ఆసుపత్రిలో చేర్పించినా తన దీక్షను కొనసాగిస్తానని ఎట్టి పరిస్థితుల్లోనూ దీక్షను విరమించేది లేదని పొన్నం చికిత్స తీసుకోవడానికి నిరాకరించాడు. పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ ఉపనేత జీవన్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజయం, సీనియర్ కాంగ్రెస్ నేతలు ఈ ఆందోళనను ఇతర రూపాల్లో మరింత ఉధృతంగా చేసేందుకు జిల్లా కాంగ్రెస్ బాధ్యత తీసుకుంటుందని ఆరోగ్యం కాపాడుకొని మెడికల్ కాలేజి సాధించే వరకు పోరాటం కొనసాగించడానికి చికిత్స చేయించుకోవాలని సూచించారు. దీంతో పొన్నం ప్రభాకర్ చికిత్సకు అంగీకరించడంతో ఉదయం 10 గంటలకు ఆయనకు సెలైన్ ఎక్కించడం ప్రారంభించారు. మంగళవారం తెల్లవారు జామున పొన్నం ప్రభాకర్‌కు నిమ్స్ వైద్య బృందం పరీక్షలు నిర్వహించింది. ఆయన షుగర్ లెవల్ పడిపోవడంతో ఆరోగ్యం దిగజారిపోతున్నదని కిడ్నీలు దెబ్బతినే ప్రమాదం ఉన్నందున ఆసుపత్రికి తరలించాలని సూచించడంతో పోలీసులు ఉదయం 3.30నిమిషాలకు దీక్ష శిబిరానికి చేరుకుని చుట్టు ముట్టారు. ఈ సమయంలో కార్యకర్తలకు పోలీసులకు మధ్య కొద్దిసేపు తోపులాట జరిగింది. ఆనంతరం దీక్ష శిబిరం వెనకనుంచి ఒక్కసారిగా పొన్నం ప్రభాకర్‌ను పోలీసులు చుట్టు ముట్టి అప్పటికే సిద్ధం చేసిన ఇంటర్ సెప్టర్ వాహనం ద్వారా 4.40కు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మొదట వైద్యానికి నిరాకరించిన పొన్నం ప్రభాకర్ అనంతరం వైద్యులు పార్టీ నేతల సూచనల మేరకు వైద్య చికిత్సలకు అంగీకరించారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యుల పర్యవేక్షణలో వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి చికిత్సను అందిస్తున్నారు. పొన్నం ప్రభాకర్‌ను టీజేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్, కాంగ్రెస్ ఎమ్మెల్యే సంపత్ కుమార్, మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకటేశ్వర్లు తదితరులు పరామర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఆసుపత్రికి తరలివచ్చినా అతన్ని చూసేందుకు ఎవరిని అనుమతించలేదు.



దీక్ష భగ్నం చేసేందుకు వచ్చిన పోలీసులతో నాయకులు వాగ్వావాదం, పొన్నం ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న కోదండరాం

● జిల్లావ్యాప్తంగా ఆందోళనలు...

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న పొన్నం ప్రభాకర్‌ను బలవంతంగా ఆసుపత్రికి తరలించి దీక్షను భగ్నం చేయడాన్ని నిరసిస్తూ జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనలు నిర్వహించాయి. కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ పాటించారు. నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. సిటీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్‌లో రాస్తారోకో నిర్వహించారు. యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. మానకొండూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ధర్నా నిర్వహించి రాస్తారోకో చేశారు. తిమ్మాపూర్ మండలం అల్గునూర్ వద్ద కూడా కాంగ్రెస్ ధర్నా నిర్వహించి అనంతరం రాస్తారోకో చేసింది. రామడుగులో కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగగా పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. పోలీస్ స్టేషన్‌లోనే వారు నిరసన ప్రదర్శన చేశారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దహనం చేశారు. గంగాధర మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల తరగతులను బహిష్కరింపజేసి ఆ తర్వాత ధర్నా నిర్వహించారు. చొప్పదండిలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో జరిగింది. హుజూరాబాద్‌లో ఎన్ఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు ధర్నా, రాస్తారోకో చేయగా, శంకరపట్నం, కొత్తపల్లి, జమ్మికుంటలో కాంగ్రెస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించారు. హుజూరాబాద్‌లో సీఎందిష్టిబొమ్మను దహనం చేశారు. వీణవంక మండల కేంద్రంలో జమ్మికుంట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. రామడుగులో మోకాళ్లపై నడుస్తూ నిరసన తెలిపారు.

ఉత్పత్తి, ఉత్పాదకతలపై ఆర్జీ-2 జీఎం సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ: ఉత్పత్తి, ఉత్పాదకతలపై మంగళవారం ఆర్జీ-2 జీఎం విజయబాబు మైన్స్‌కమిటీ, సేఫ్టీ కమిటీ, పిట్‌కమిటీ నాయకులు అధికారులతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా జీఎం మాట్లాడారు. నెలవారీ లక్ష్యాలను అధిగమిస్తేనే వార్షిక లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. భూగర్భ గనులు లాభాల్లోకి వస్తేనే సంస్థ అభివృద్ధికి చెందరుతుందన్నారు. సమావేశంలో వీకేపీ గ్రూప్ ఏజంట్ నాగేశ్వరరావు, మేనేజర్ నర్సింహారావు, టీబీజీకేఎస్, హెచ్ఎంఎస్‌ల పిట్ సెక్రెటరీలు స్వామి, పెరుమయ్యలతోపాటు సేఫ్టీ, మైన్స్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

సింగరేణిలో ఎన్నికల సైరన్

● తేదీ ప్రకటనకు 14న సమావేశం ● సెప్టెంబర్ మొదటి వారంలో ఎన్నికలు ఉండే అవకాశం

గోదావరిఖని: ఎదురు చూస్తున్న సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు రానేవచ్చాయి... సెప్టెంబర్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు సైరన్ మోగనుంది. సింగరేణి ఎన్నికల నిర్వహణ కోసం ప్రత్యేక రిటర్నింగ్ అధికారిగా నియమించబడిన డిప్యూటీ లేబర్ కమిషనర్ శ్యామ్‌సుందర్ ఎన్నికల తేది ప్రకటనకు కార్మిక సంఘాలకు మంగళవారం లేఖలు పంపారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో సంఘాలతో సమావేశం కానున్నారు. అదే రోజు సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలకు తేదీ ఖరారు కానుంది. కేంద్ర కార్మికశాఖ, సెంట్రల్ లేబర్ కమిషనర్ ఆదేశాల మేరకు డీఎల్‌సీ శ్యామ్‌సుందర్ సింగరేణి ఎన్నికల నిర్వహణకు సిద్ధమైనట్టు తెలిసింది.

ఈ నెల 14న జరిగే సమావేశంలో ఎన్నికల తేదీని నిర్ణయిస్తారు. 21రోజుల తరువాత ఎప్పుడైనా ఎన్నికల తేదీ నిర్ణయించే అవకాశం ఉంది. సెప్టెంబర్ మొదటి లేదా రెండో వారంలో సింగరేణిలో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు జరుగనున్నాయి. 2012 జూన్ 28న జరిగిన ఎన్నికలు 2016 జూన్‌లోపు జరుగాల్సి ఉంది. కానీ సింగరేణిలో ఉన్న ప్రత్యేక కారణాలు, లేబర్ అధికారుల బదిలీల నేపథ్యంలో సింగరేణి ఎన్నికలు సంవత్సరంపాటు వాయిదా పడింది. సింగరేణి ఎన్నికల నిర్వహణ వారసత్వ ఉద్యోగాల చుట్టూ కూడా కొంత తిరిగింది. మూడు మాసాలుగా ఎన్నికల నిర్వహణపై లేబర్ అధికారులు కార్మిక సంఘాలతో మూడు సమావేశాలు నిర్వహించారు. సింగరేణి కోడ్ ఆఫ్ డిసిప్లీన్‌పై కార్మిక సంఘాల అభిప్రాయాలను స్వీకరించిన డీఎస్‌సీ సీఎల్‌సీకి నివేదించారు. కోడ్ ఆఫ్ డిసిప్లీన్‌లో ఎలాంటి మార్పులు లేకుండా పాత పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించేందుకు కార్మిక శాఖ నిర్ణయం తీసుకుంది. ఒక ఓటుతోనే డివిజన్, సింగరేణి స్థాయి రెండు చోట్ల గుర్తింపు పొందే పద్ధతిని ఈ ఎన్నికల్లో కూడా అనుసరించనున్నారు. గతంలో లాగా ఎన్నికల కాలపరిమితి నాలుగేళ్లకే నిర్ణయించారు. జూన్‌లో జరిగిన సింగరేణి సమ్మె కంటే ముందే లేబర్ అధికారులు కార్మిక సంఘాలకు సంబంధించిన యూనియన్ల నివేదికలను స్వీకరించి సింగరేణిలో 17 సంఘాలకు పోటీ చేసే అర్హతను ప్రకటించింది. ఎన్నికలపై కూడా కార్మిక సంఘాల అనుమతిని లేబర్ అధికారులు తీసుకున్నారు. ఈ కసరత్తు అంతా ముగించుకున్న తరువాతే లేబర్ అధికారులు ఎన్నికల నిర్వహణకు పూనుకున్నారు. ఈ నెల 14న హైదరాబాద్‌లో కార్మిక సంఘాలతో జరిగే సమావేశంలో ఎన్నికల తేది ఖరారు కానుంది. అయితే ఎన్నికల నిర్వహణకు పోలీస్, రెవెన్యూ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వంతో కూడా ఎన్నికల తేదీ ప్రకటనపై సంప్రదించే అవకాశం ఉంది. వారసత్వ ఉద్యోగాల కల్పన వైఫల్యం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు సంసిద్ధత వ్యక్తం చేస్తుందా లేదా అనేది అనుమానం. ఎన్నికల నిర్వహణకు సింగరేణి యాజమాన్యం పక్షాన కూడా డీఎల్‌సీకి గ్రీన్ సిగ్నల్ అందినట్టు తెలిసింది. 58వేల మంది కార్మికులు ఉన్న సింగరేణిలో ఎన్నికలు రాజకీయ ప్రాధాన్యతను కూడా సంతరించుకుంటాయి. ఈ నేపథ్యంలో సింగరేణి సమరం తెలంగాణ రాష్ట్రంలో మినీ ఎన్నికలను తలపించనున్నది.

కేకే ఓసీ ఫిట్ కార్యదర్శిగా వెంకటేశ్వర్లు


వెంకటేశ్వర్లు

మందమర్రి రూరల్: మందమర్రిలోని కేకే ఓసీ ప్రాజెక్టు ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శిగా మట్టపర్తి వెంకటేశ్వర్లును నియమించారు. మంగళవారం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలెంద్ర సత్య నారాయణ ఆధ్వర్యంలో ఓసీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా కేంద్ర కమిటీ సీనియర్ నాయకుడు చిప్ప నర్సయ్య హాజరయ్యారు. అనంతరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. తనను ఫిట్ కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు సలెంద్ర సత్యానారాయణకు, చిప్ప నర్సయ్యకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షుడు రాజేషం, భీమరాజుల సుధర్శన్, ఆర్ వెంకన్న, సర్జన్, లక్ష్మణ్, మల్లేష్, రాజనర్సు పాల్గొన్నారు.

'సీఎండీ విధానాలతో సంస్థకు నష్టం'

బెల్లంపల్లి టౌన్ : సింగరేణి సీఎండీ శ్రీధర్ విధానాలతో సంస్థకు తీరని నష్టం జరుగుతోందని భారతీయ మజ్దూర్‌సంగ్ (బీఎంఎస్), జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరి రాజమల్లు ఒక ప్రకటనలో తెలిపారు. సింగరేణిలో లాభాల వాటా కోసం కోర్టుల్లో న్యాయపోరాటాలు చేస్తున్న ఆంధ్రా నాయకులకు మద్దతు ఇస్తూ తాడిచెర్ల బొగ్గు బ్లాకును ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అప్పగించేందుకు సీఎండీ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. సింగరేణిలోని బెల్లంపల్లి రీజియన్‌లో బొగ్గు, ఇసుక కుంభకోణాలకు పాల్పడ్డ అధికారులను కాపాడుతున్నారని ఆయన తెలిపారు. ఈ విధానాల ద్వారా సింగరేణి సంస్థకు సామాజికంగా, ఆర్థికంగా తీరని నష్టం వాటిల్లుతోందని, ఈ విధానాలను సీఎండీ మానుకోవాలని కోరారు.

సేవా సమితి ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ కోర్సులు

● శిక్షణ కోసం దరఖాస్తుల స్వీకరణ

శ్రీరాంపూర్: శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో 2017-18 సంవత్సరానికి గానూ వృత్తి శిక్షణ కోర్సుల్లో శిక్షణ కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు డీజీఎం పర్సనల్ కిరణ్ తెలిపారు. టైలరింగ్, ఎంబ్రాయిడరీ, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్(డీటీపీ), ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్, సారీరోలింగ్, స్పోకెన్ ఇంగ్లీష్, మగ్గం, రెక్జిన్, లెదర్ బ్యాగుల మేకింగ్, మోటర్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఇందులో టైలరింగ్ కోర్సులు 4, బ్యూటిషియన్ కోర్సులు 2, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు 2, కంప్యూటర్(డీటీపీ)2, ఫాస్ట్‌ఫుడ్, క్యాటరింగ్ 2, సారీ రోలింగ్ 2, స్పోకెన్ ఇంగ్లీష్ 2, మగ్గం వర్క్సు 1, రెగ్జిన్,లెదర్ బ్యాగ్ మేకింగ్ 2, మోటర్ డ్రైవింగ్ 2కోర్సుల్లో శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ అవకాశం ఓపెన్‌కాస్టు ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల యువతీయువకులకు మాత్రమే వర్తిస్తుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలి

శ్రీరాంపూర్: ఆర్కె-7గని మేనేజర్ జాఫర్ కార్మికుల సంక్షేమానికి కృషి చేయాలని ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య తెలిపారు. శ్రీరాంపూర్‌లోని ఆర్కె-7గని నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ జాఫర్‌కు మంగళవారం ఏఐటీయూసీ నాయకులు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

ఈ సందర్భంగా ఏ ఐటీయూసీ కేంద్ర కార్యదర్శి ముస్కె సమ్మయ్య మాట్లాడుతూ ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమం విషయంలో తమ యూనియన్ పూర్తిగా సహకరిస్తుందన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కొట్టె కిషన్‌రావు ఫిట్ కార్యదర్శి నెరువట్ల మల్లేష్, ఫిట్ ఉపాధ్యక్షుడు కోడి వెంకటేశం, మైనింగ్ ఇన్‌చార్జి పారుపెల్లి రాజేందర్, ట్రేడ్స్‌మెన్ ఇన్‌చార్జి తోట దేవేందర్, మైనింగ్ ఇన్‌చార్జి రామారావు, ఫిట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి రేగుల శంకర్, షిప్టు ఇన్‌చార్జీలు దేవరకొండ లింగయ్య, పెద్దన్న, ఎల్లయ్య, శంకర్, సత్తయ్య, బేర రవీందర్, ప్రతాప్, అన్వర్, నారాయణ, శాంతయ్య, వీరస్వామి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


ఆర్కె-7 మేనేజర్‌ను సన్మానిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

'పదవీ విరమణ రోజే కార్మికులకు బెనిఫిట్స్ చెల్లించాలి'


ఎస్సార్పీ-3 గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న బాజీసైదా

శ్రీరాంపూర్: సింగరేణి సంస్థలో పని చేసి పదవీ విరమణ పొందే కార్మికులకు పదవీ విరమణ చేసిన రోజునే అన్ని రకాల బెనిఫిట్స్ చెల్లించాలని ఏఐటీయూసీ కార్యదర్శి బాజీసైదా పేర్కొన్నారు. మంగళవారం ఆయన శ్రీరాంపూర్‌లోని ఎస్సార్పీ-3గనిని సందర్శించి కార్మికుల సమస్యలు తెలుసుకుని మాట్లాడారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఉన్న కాలంలో సీఎంపీఎఫ్‌లో ఉన్న అవకతవకలను సరి చేయడానికి సీఎంపీఎఫ్ అధికారులను సింగరేణి ప్రాంతాలకు పిలిపించి కార్మికుల సీఎంపీఎఫ్ ఖాతాలో లోటుపాట్లను సరి చేశామని గుర్తు చేశారు. సీఎంపీఎఫ్ ఖాతాలను క్రమబద్ధీకరించేందుకు ప్రతి గనికి సంక్షేమాధికారిని, క్లర్క్‌ను పంపించి రికార్డులు సరి చేశామన్నారు. ఆతర్వాత కార్మికుడి పదవీ విరమణ రోజు అధికారులు, గుర్తింపు సంఘం నాయకుల చేతుల మీదుగా కార్మికుడికి రావాల్సిన బెనిఫిట్స్ అందజేసేవారమన్నారు. ప్రస్తుతం దిగిపోయే కార్మికుడికి సీఎంపీఎఫ్ చెక్కులు అందజేయడం లేదని తెలిపారు. సంక్షేమానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పే యాజమాన్యం కనీసం డాక్యుమెంట్ల పేపర్లను కూడా కార్మికులకు సరఫరా చేయకపోవడం విచారకరమన్నారు. ఈ నెల 31న దిగిపోయే కార్మికులకు సంబందించిన సీఎంపీఎఫ్, బ్యాంక్ చెక్‌ను పదవీ విరమణ రోజే వేదికపై ఇవ్వకుంటే ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో మేక శ్రీను, వీరమల్లు, లక్ష్మినారాయణ, పులి రాజయ్య, తీగల కొమురయ్య, ప్రశాంత్, లింగయ్య, నాగభూషణం, భాస్కర్‌రావు, రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

సైట్ ఆఫీస్‌లో వసతులు కల్పించాలని వినతి


వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ: 8ఇంక్లయిన్ గని ఆవరణలోకి మార్చిన ఓసీపీ-3 సైట్ ఆఫీస్‌లో సౌకర్యాలు కల్పించాలని ఏఐటీయూసీ నాయకులు మంగళవారం అసిస్టెంట్ మేనేజర్ రాముడుకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించకుండానే కృషిభవన్‌ను తరలించినట్టు పేర్కొన్నారు. క్యాంటీన్, పార్కింగ్ స్థలాలు సరిపోవడంలేదని, తాగునీటి వసతి, లైటింగ్ లేదని తెలిపారు. మరుగుదొడ్లను నిర్మించడంతో పాటు షెల్టర్‌లలో ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ప్రకాష్, రాజారత్నం, వెంకటేశ్వర్లు, భూమయ్య, రమేష్, రవీందర్, రాజయ్య, కొంరయ్య, నారాయణ, పండిట్‌బాబు, శంకర్ పాల్గొన్నారు.

'అవినీతిపై ప్రశ్నించే నాయకులను అణచివేస్తారా.?'

